నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 345 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 4 మంగళవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో

# బాటసింగారం పండ్ల మార్కెట్లో మామిడి సీజన్ సన్నాహక సమావేశం

- వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు
- మామిడి సీజన్ లో సమస్యలు లేకుండా చూస్తాం...రైతుల ప్రయోజనాలే మాకు ముఖ్యం.
- మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ,మార్కెట్ వైస్ చైర్మన్ సిహెచ్.బాస్కర చారి వెల్లడి.



రంగారెడ్డి జిల్లా/నగరనిజం: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మేట్ మండలంలోని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బాటసింగారం పండ్ల మార్కెట్లో మామిడి సీజన్‌కి సంబంధించిన సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్.బాస్కర చారి ,మార్కెట్ పాలక వర్గం సభ్యులు, సంబంధిత అధికారులు, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలోనే అతిపెద్ద మామిడి దిగుమతులు-ఎగుమతులు బాటసింగారం మార్కెట్‌లో జరుగుతున్నాయని, ఈ ఏడాది వ్యాపారులెవరూ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులు, వ్యాపారులు, అధికారుల మధ్య సమన్వయం పెంచి, మార్కెట్ కార్యకలాపాలు సాఫీగా సాగేలా చూడనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో పలువురు వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు, ట్రేడర్లు పాల్గొని తమ ఎదుర్కొంటున్న సమస్యలను మార్కెట్ చైర్మన్,అధికారులు దృష్టికి తీసుకెళ్లారు.

### వ్యాపారులు, రైతుల ప్రధాన సమస్యలు

మార్కెట్‌లో బండ్లు అధికంగా రావడంతో ధూళి ఎక్కువగా లేచిపడటంతో కళ్లకు ఇబ్బందులు కలుగుతున్నాయి. తాగునీటి సమస్య, గేట్ పాస్‌ల జాప్యం, ట్రాఫిక్ అంతరాయం వంటి సమస్యలపై చర్చ జరిగింది. టాయిలెట్లు, క్యాంటీన్, చార్జింగ్ పాయింట్లు, మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు వాణిజ్య కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నాయి. సీసీ కెమెరాలు, ఫుడ్ సేఫ్టీ, వసతి గృహాల ఏర్పాటుకు సంబంధించి అనేక సూచనలు చేశారు.

### అధికారుల స్పందన

సమావేశంలో అధికారులు వ్యాపారులు, రైతుల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు. మెడికల్ సదుపాయాల కోసం ముందస్తుగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందుల సరఫరా ఉంటుందని డాక్టర్ చైతన్య తెలిపారు. బ్యాంక్ లావాదేవీల భద్రత కోసం జాగ్రత్తలు తీసుకోవాలని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ రమేష్ సూచించారు. ఫైర్ సేఫ్టీ పరంగా మార్కెట్‌లో వాటర్ డ్రమ్ములు ఏర్పాటు చేయాలని, ఎండాకాలం ప్రమాదకరమై ఉండే అవకాశముందన్నారు ఫైర్ అధికారి యాదగిరి. లా అండ్ అర్డర్ ,ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్థానిక సీఐ అంజిరెడ్డి, ట్రాఫిక్ సీఐ గట్టు మల్లు పేర్కొన్నారు.

### మార్కెట్ పాలకవర్గం హామీ

మామిడి సీజన్‌లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల అధికారులతో సమీక్షలు నిర్వహించామని మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ,మార్కెట్ వైస్ చైర్మన్ సిహెచ్.బాస్కర చారి తెలిపారు. రైతులకు విశ్రాంతి గదులు, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్కెట్ కమిటీ అధికారులు, పలువురు వ్యాపారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మార్కెట్ అభివృద్ధి, వ్యాపారుల సమస్యల పరిష్కారంపై చర్చించిన ఈ సమావేశంలో, మార్కెట్ కమిటీ పాలకవర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటుదిని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఏల్. శ్రీనివాస్ ,పాలకవర్గ సభ్యులు బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, జైపాల్ రెడ్డి, దోమలపల్లి అంజయ్య, లక్ష్మి, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, గణేశ్ నాయక్, మచ్చెందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రాహీం ,మార్కెట్ ఉన్నతాధికారులు, కమిటీ సభ్యులు, వ్యాపారులు, రైతులు, మార్కెట్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో మంత్రి దుదిళ్ల శ్రీదర్ బాబు సమావేశం



హైదరాబాద్ / నగరనిజం : తెలంగాణ ప్రభుత్వం, ఐటీ ఈ, పరిశ్రమలు వాణిజ్యం , శాసనసభ వ్యవహారాల మంత్రి.మంత్రి దుదిళ్ల శ్రీదర్‌బాబు తోగ్రామీణ అభివృద్ధి , కమ్యూనికేషన్స్ శాఖ రాష్ట్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమావేశం ఉత్పాదకంగా (ప్రొడక్టివ్‌గా) , టి-ఫైబర్ ప్రాజెక్ట్ పురోగతి భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు. తెలంగాణలో డిజిటల్ అనుసంధానాన్ని (కనెక్టివిటీ) వేగవంతం చేసి ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందించే దిశగా బలమైన సహకారం (భాగస్వామ్యం) కొనసాగుతుందని ఆశిస్తున్నాముని, భారత్‌నెట్ దృష్టికోణానికి (విజన్) అనుగుణంగా డిజిటల్ తెలంగాణను నిజం చేయడానికి కలిసి పనిచేయాలని వారు అన్నారు.

# తెలంగాణ -రాజస్థాన్ మధ్య చారిత్రాత్మక ఒప్పందం



హైదరాబాద్ / నగరనిజం : తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కొలియరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ద్వారా, రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ లిమిటెడ్ (ఆర్వీయూఎన్ఎల్) తో కలిసి 1600 మెగావాట్ల విద్యుత్ ను తెలంగాణలో, 1500 మెగావాట్ల సౌర విద్యుత్ ను రాజస్థాన్‌లో అభివృద్ధి చేయడానికి భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్ట్ కోసం ?26,200 కోట్ల పెట్టుబడి కేటాయించబడింది. ఈ విప్లవాత్మక సహకారం రెండు రాష్ట్రాలకు అందుబాటులో ఉన్న, స్థిరమైన శక్తిని అందించడంతో పాటు దీర్ఘకాలిక శక్తి భద్రత మరియు ఆర్థిక వృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అంకితభావంతో ఉన్నదనే దానికి నిదర్శనం. ఈ మహత్తరమైన ఒప్పందానికి మద్దతునందించిన రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ జీకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళిక ఇంధన శాఖ మంత్రి భట్టివిక్రమార్క మల్లు కృతజ్ఞతలు తెలిపారు.

# మెట్రో స్టేషన్ల నుండి వాణిజ్య, నివాస సముదాయాలకు పైవంతెనలు

**నగర రహదారులపై మరింత సురక్షితంగా పాదచారుల రాకపోకలు**



హైదరాబాద్ / నగరనిజం : హైదరాబాద్ నగరంలోని ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు, మరియు ప్రజారవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మెట్రో స్టేషన్ల నుండి సమీపంలోని వాణిజ్య, నివాస సముదాయాలకు పైవంతెనల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు. ఈ అంశాన్ని హెచ్‌ఎంఆర్ఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ రెండు రోజుల క్రితం హెచ్ఎండిఏ స్వర్ణజయంతి భవన్ లో నిర్వహించిన కాంప్రెహెన్సివ్ మొబిలిటీ ప్రణాళికా సమావేశంలో ప్రకటించారు.

### ప్రస్తుతం ఉన్న స్కైవాక్‌లు , భవిష్యత్తు ప్రణాళికలు:

- ఎల్ అండ్ టీ సంస్థ పంజాగుట్ట, హైటెక్ సిటీ, ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ల నుండి అభివృద్ధి చేసిన మాల్స్ కు పైవంతెనలు నిర్మించి ప్రయాణీకులకు అనుసంధానం కల్పించింది.
- జేబీఎస్-పెరేడ్ గ్రౌండ్ స్టేషన్ల మధ్య స్కైవాక్ నిర్మించి రోడ్డు దాటే అవసరాన్ని తొలగించారు.
- రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుండి రహేజా మైండ్ స్పేస్ కాంప్లెక్స్ కు అధునాతన స్కైవాక్ నిర్మించారు.
- ఉప్పల్ మెట్రో స్టేషన్ ను ఉప్పల్ జంక్షన్ చుట్టూ ఉన్న రహదారులతో అనుసంధానించే వలయాకారపు రోటరీ స్కైవాక్ నిర్మించారు.

# తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలి-ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



హైదరాబాద్ / నగరనిజం : తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ ని కలసి, కృష్ణా-గోదావరి నదుల జలాల విషయంలో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయనతో పాటు ఉన్నారు.

### ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించిన ప్రధాన అంశాలు:

### కృష్ణా జలాల పంపిణీ:

కృష్ణా నది పరివాహక ప్రాంతంలో 70% తెలంగాణలో ఉన్నప్పటికీ, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ తెలంగాణకు కేవలం 34% నీరు కేటాయించగా, ఆంధ్రప్రదేశ్‌కు 66% ఇచ్చింది. ఈ వివక్షను తొలగించి, 70% వాటా తెలంగాణకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ తనకు కేటాయించిన మొత్తానికి మించి నీటిని తరలించుకుంది. ఇకపై టెలీమెట్రీ యంత్రాలను ఏర్పాటు చేసి నీటి విడుదలను పర్యవేక్షించాలని, అవసరమైతే తెలంగాణ ప్రభుత్వం ఖర్చు భరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

### ప్రాజెక్టుల అనుమతులు:

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు 2022లో డీపీఆర్ సమర్పించినప్పటికీ అనుమతుల్లో ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు.
సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు అనుమతులు వెంటనే ఇవ్వాలని కోరారు.
కేంద్ర జల సంఘం , సాంకేతిక సలహా మండలి ద్వారా వీటి అనుమతులను త్వరితగతిన పొందాలని అభ్యర్థించారు.

### గోదావరి జలాల వివాదం:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన పథకాన్ని అనుమతులు లేకుండానే అమలు చేస్తున్నదని విమర్శించారు.తెలంగాణకు గోదావరి నదిలో నికర జలాల వాటా తేల్చాలని, దీనికి సంబంధించి అన్ని అనుమతులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

4. లిలిఆర్థిక సహాయం:లిలి

సాగు నీటి ప్రాజెక్టులకు పియంఆర్‌పి-2024 కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలని అభ్యర్థించారు.మౌలిక వసతుల అభివృద్ధి కోసం 50 సంవత్సరాలు పాటు వడ్డీలేని రుణాలు తెలంగాణకు ఇవ్వాలని కోరారు.

### ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు:

తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు ఇప్పించాలని, మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు పొందడానికి కేంద్రం సహాయపడాలని విజ్ఞప్తి చేశారు.సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి , తెలంగాణ నీటి ప్రయోజనాల విషయంలో రాజీపడబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ , నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా , సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మెయిన్ పేజీ తరువాయి

**కొత్తగా నిర్మించబోయే స్కైవాక్ లు:**

– డాక్టర్ అంబేద్కర్ బాలానగర్ మెట్రో స్టేషన్ నుండి ఫీనిక్స్/ల్యాండ్ మార్క్ మాల్‌కు స్కైవాక్.
– ఎల్ బీ నగర్ మెట్రో స్టేషన్ నుండి వాసవీ ఆనందనిలయం నివాస సముదాయానికి స్కైవాక్.
– నాగోల్, స్టేడియం, దుర్గం చెరువు, కూకట్ పల్లి మెట్రో స్టేషన్ల వద్ద స్కైవాక్ నిర్మాణాలకు చర్చలు కొనసాగుతున్నాయి.

మెట్రో స్టేషన్ల వద్ద స్కైవాక్ నిర్మించడానికి ఆసక్తి ఉన్న ప్రైవేట్ సంస్థలు ఎల్ అండ్ టీ మెట్రో రైల్ స్టేషన్ రిటైల్ అధికారి శ్రీ కె.వి. నాగేంద్ర ప్రసాద్ (9900093820)ను సంప్రదించవచ్చు. హైదరాబాద్ మెట్రో మొత్తం 69 కిలోమీటర్ల మేర విస్తరించి, 57 స్టేషన్లను కలిగి ఉంది. ప్రతి స్టేషన్ వద్ద రెండు వైపులా రోడ్డును దాటే సౌకర్యం కల్పించబడింది. మెట్రో ప్రయాణీకులే కాకుండా, ఏ పాదచారులైనా వీటిని ఉపయోగించుకోవచ్చని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

# దేవాలయాల అభివృద్ధికి విరాళం - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి





గుమ్మడిదల (నగర నిజం ప్రతినిధి అంజి ముదిరాజ్) మార్చి 03.సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలో దేవాలయాల అభివృద్ధికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విరాళం అందజేశారు. కాజిపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ కాశీ విశాలాక్షి విశ్వనాథ గణపతి నూతన దేవాలయానికి 1,01,116, అలాగే సోలక్‌పల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి 40,000 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికతను ప్రోత్సహించేందుకు, దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. నియోజకవర్గ ప్రజలు భగవంతుడి కృపతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా దేవాలయాల నిర్వాహకులు గోవర్ధన్ రెడ్డిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాజిపల్లి, సోలక్ పల్లి, గ్రామస్థులు నాయకులు హాజరైనారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులు




నారాయణపేట,మార్చి 3, ( నగర నిజం):నారాయణపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు ఈ స్వయం పరిపాల దినోత్సవం లో కలెక్టర్గా అక్షిత 10వతరగతి అడిషనల్ కలెక్టర్ అఖిల్ జిల్లా విద్యాశాఖ అధికారి బాలకృష్ణ శివాజీ మండల విద్యాధికారి జగదీష్ ప్రధానోపాధ్యాయురాలుగా పల్లవి 65 మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మరియు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మణెమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా బోధించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విజయ మధుసూదన భాను ప్రకాష్ లక్ష్మణ్ శశిరేఖ శ్రీదేవి నిర్మల నరసింహ ప్రతాప నర్సింలు శిరీష రఘురాం రెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడలో బోరు పాయింట్ల పరిశీలన



**నారాయణపేట, మార్చి 3, (నగరనిజం): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో సోమవారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రైతులకు మంజూరైన 7 బోరు పాయింట్లను రైతు పొలాలో చిట్టెం మాధవ రెడ్డి తదితరులు పరిశీలించడం జరిగినది.**

# ముదిరాజ్ మహాసభను విజయవంతం చేయండి

- **తెలంగాణ ముదిరాజ్ మహాసభ స్టేట్ సెక్రటరీ గుండెమోని అంజయ్య ముదిరాజ్**



మహేశ్వరం మార్చ్ 03 (నగరనిజం)ముదిరాజ్ మహాసభ ను విజయవంతం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ స్టేట్ సెక్రటరీ గుండెమోని అంజయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని తొండుపల్లి ఎంఎస్ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర ముదిరాజ్ మహాసభ భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి కులగణన సర్వే నిర్వహించి ముదిరాజ్ లే అత్యధిక జనాభా అని తెలిపిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున రాష్ట్ర నలుమూలల నుండి భారీ ఎత్తున ముదిరాజ్ పాల్గొని కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

# మరికల్‌లో వీధిలైట్లు సరిగ్గా పనిచేయడం లేదు

- **మరికల్ ఎంపీడీవోకు వినతి**
- **మరికల్ యువకమండలి**



నారాయణపేట, మార్చు3, (నగరనిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ గ్రామ సెక్రటరీ,మరికల్ మండలం ఎంపీడీఓ గారికి,మా గ్రామ పరిధిలోని 167 హైవే రోడ్ లోని వీధి లైట్లు సరిగ్గా పనిచేయడం లేదని సోమవారం మరికల్ ఎంపీడీవో కొండన్నకు మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈ ఒక మండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మరికల్ లో చీకటిలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దయచేసి సంబంధిత అధికారులను ఆదేశించి వీధిలైట్లు త్వరగా మరమ్మతు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నాము.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించాలి

- **పేటలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం**
- **పేట జిల్లా డిసిసి అధ్యక్షులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి**



నారాయణపేట, మార్చు 3,( నగరనిజం):నారాయణపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యాలయం నందు మధ్యాహ్నం రాజీవ్ గాంధీ పంచాయితీ రాజ్ సంఘటన్ రివ్యూ సమావేశ కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులైన కె.ప్రశాంత్ కుమార్ రెడ్డిగారి ఆధ్వర్యంలోచేపట్టడం జరిగింది. కావున ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షులు రాచమల్ల సిద్దేశ్వర్, నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్ గారు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్న పాల్గొన్నారు.కనుక ఇట్టి కార్యక్రమాని ఉద్దేశించుకొని కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడుతూ రానున్న పంచాయితీ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కలిసి పనిచేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను స్థానిక ఎన్నికలలో గెలిపించాలని, అలాగే కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని , కనుక కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని దితెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ అధ్యక్షులు రాచమల్ల సిద్దేశ్వర్ నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తెలియపరచడం జరిగింది..ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, మైనార్టీ సంఘాల అధ్యక్షులు, బీసీ సెల్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు ఈ యొక్క కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# అన్ని అర్హతలు ఉన్న కోటకొండను మండాలంగా ప్రకటించాలి

- **సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్**



నారాయణపేట,మార్చు 3,( నగరనిజం ):అన్ని అర్హతలు ఉన్న కోటకోండ ను మండలం గా ప్రకటించాలని కోరుతూ ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కోటకొండ ను ముఖ్యమంత్రి నోటీ నుండి ప్రకటిస్తానని అనేక సందర్భాల్లో ఎమ్మెల్యే పర్నిక రెడ్డి గారు మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి గారు అనేక సందర్భాల్లో మీడియా ముఖంగా బహిరంగంగానే ప్రకటించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాల్సి ఉండే అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆశను నిరాశ చేశారన్నారు . ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారు, నారాయణపేట జిల్లా కలెక్టర్ గారు స్పందించి జిల్లాలోని పెద్ద గ్రామపంచాయతీ అయిన కోటకొండ ను మండల కేంద్రంగా వెంటనే ప్రకటించాలి అన్నారు. జిల్లా కలెక్టర్ గా మీరు చొరవ తీసుకొని కోటకొండ ను మండలం గా ప్రకటించాలని కోరుతూ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తు కార్యాచరణ ఉద్యమాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో నీలి దాము ,సలీం,మౌలాలి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

- **కంసాన్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ**
- **పేట నియోజక వర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి**



నారాయణపేట,మార్చు 3,( నగర నిజం ): కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత దక్కిందని నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. నారాయణ పేట నియోజకవర్గం లోని ధన్వాడ మండల పరిధిలోని కంసాన్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు నిర్మాణానికి గాను భూమి పూజ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై వెంకట్రామారెడ్డి, ధన్వాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి,మాజీ చైర్మన్ నిరంజన్ రెడ్డి, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

- **నారాయణపేట జిల్లా అంబేద్కర్ సంగం నాయకులు గుంతపాటి కథలయ్య**



నారాయణపేట,మార్చి 3, ( నగరనిజం ): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నారాయణపేట జిల్లా అంబేద్కర్ సంఘం నాయకులు గుంతపాటి కథలయ్య సోమవారం పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేశారు. ప్యాడ్ల పంపిణీ అనంతరం వేట జిల్లా అంబేద్కర్ సంఘం నాయకులు గుంతపాటి కథలయ్య మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి లో 100% మార్కులు సాధించాలన్నారు. తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించి కిష్టాపూర్ గ్రామాన్ని మొదటి స్థానంలో తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ పోలీస్ స్టేషన్ను తనిఖీ , ఇన్స్పెక్షన్ నిర్వహించిన తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ



మెదక్ బ్యూరో /నగర నిజం:: తూప్రాన్ : పోలీస్ స్టేషన్ను తనిఖీ , ఇన్స్పెక్షన్ నిర్వహించిన తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ మాట్లాడుతూ ప్రతినెల తూప్రాన్ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను ప్రతి నెల ఇన్స్పెక్షన్ నిర్వహించడం జరుగుతుందని, నేరాల పరిశోధన, పెండింగ్ కేసులు తగ్గించాలని, దొంగతనాలను ట్రేస్ చేయాలని , డ్రగ్స్, రోడ్ యాక్సిడెంట్ల పై అవేర్నెస్ కార్యక్రమాలు చేపట్టాలని, లోకదాలత్ తదితర కార్యక్రమాలపై అవగాహన నిర్వహించాలని,సర్కిల్ పరిధిలోని మనోహరాబాద్, శివంపేట్ ,తూప్రాన్, వెల్దుర్తి పోలీస్ స్టేషన్లను ప్రతినెల సందర్శించి కేసుల వివరాలు తదితర అంశాలపై ఇన్స్పెక్షన్ నిర్వహించడం జరుగుతుందని తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ మీడియాతో తెలిపారు. ఇన్స్పెక్షన్ లో భాగంగా తూప్రాన్ ఎస్ఐ శివానందం, ఎస్సై 2 యాదగిరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మామ్నూర్ ఎయిర్పోర్ట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్షనీయం

- **ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పిడి వాసుదేవరావు**



హైదరాబాద్ మార్చి 3 (నగరనిజం న్యూ స్ ) మామ్నూర్ ఎయిర్పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న ఓరుగల్లు ప్రజల ఆకాంక్ష కోరిక నేటికీ నెరవేరడం పట్ల ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పిడి వాసుదేవరావు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు అంబర్పేట లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఇందుకు ఎంతో శ్రమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి .,రాష్ట్ర దేవాదాయ ఆటవి శాఖ మంత్రి కొండా సురేఖ లకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే వరంగల్ కు సెంట్రల్ జైల్ తొందరగా పునర్ నిర్మించాలన్నది వరంగల్ ప్రజల ఆకాంక్ష అని, అలాగే మెట్రో రైల్ ప్రతిపాదన ఉంది కాబట్టి దాన్ని కూడా తొందరగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మా ఓరుగల్లు ఆడపడుచు కొండా సురేఖ లకు ఓరుగల్లు ప్రజల తరపున ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ ప్రెస్ మీట్ లో నేషనల్ ప్రెసిడెంట్ కెవి శ్రీధర్ మరియు స్టేట్ జనరల్ సెక్రెటరీ ఎం వాసుదేవరావు మరియు హైదరాబాద్ సిటీ ప్రధాన కార్యదర్శి కొయ్యడ శ్రీనివాస్ మరియు తెలంగాణ మహిళా ప్రెసిడెంట్ ఆకారపు పద్మిని ,నేషనల్ సెక్రెటరీ సుధాకర్ పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, చేగూరు పాలకవర్గానికి ఆరు నెలల పొడిగింపు



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 3 నగర నిజం : నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సింగిల్ విండో చేగూరు పాలకవర్గం కాలపరిమితి 14-02-2025తో ముగియగా, మరికొన్ని నెలల పాటు పొడిగిస్తూ డిసిఓ రంగారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆర్డర్లు సింగిల్ విండో చేగూరు సీఈఓ ద్వారా అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులకు అందజేయబడ్డాయి.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సింగిల్ విండో కార్యదర్శి ఎం. వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, వైస్ ప్రెసిడెంట్ పద్మారావు, సింగిల్ విండో డైరెక్టర్ పబ్బేబాలమ్మ, జాల్లగూడ అనిత సాములైయ్య, బండి మల్లేష్, కొడిచెర్ల నర్సింలు, చిర్రా నర్సింలు, పాలకొండ చంద్రశేఖర్, ముత్యాల నరసింహులు తదితరులు హాజరయ్యారు.సంఘం పాలకవర్గానికి పొడిగింపు ఉత్తర్వులు అందిన నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై సభ్యులు చర్చించారు.

# ఆరోగ్యకరమైన నవ సమాజం నిర్మిద్దాం

- సకలజనులను ఏకం చేస్తూ ప్రగతి సాధిద్దాం
- కాపాడుదాం ప్రతి ఊర్లో పండ్ల చెట్టు నాటుదాం
- పశువుల ప్రాముఖ్యత తెలుసుకొని ప్రతి ఒక్కరు ఆవులను పోశించాలి
- ఆరోగ్యకరమైన నవ సమాజానికి బంగారు బాటలు వేద్దాం
- రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేం సాగర్ యాదవ్



హైదరాబాద్ మార్చి 3 ( నగరనిజం న్యూస్) భూమాతను కాపాడుదాం గోమాతను కాపాడుదాం ప్రతి ఊర్లో పండ్ల చెట్టు నాటుదాం ఆరోగ్యకరమైన నవ సమాజానికి బంగారు బాటలు వేద్దాం రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ పిలుపు నిచ్చారు. ఎంత తింటే అంత బలం ఈరోజు చూసినట్టయితే ఎంత తింటే అన్ని రోగాలు ఎందుకు అనగా రైతులు రసాయనిక ఎరువులతో పంటలు పండిస్తూ పంటలు తిన్న ప్రతివారు అనారోగ్య పాలవుతున్నారు ఇటు మనుషులు రోగ గ్రస్తులు అవుతున్నారని పేర్కొన్నారు. అటుభూమి పాడవతూ జీవం కోల్పోతుంది ఈ అనర్థాలు జరగదు అంటే ప్రతి రైతు రసాయనికేరులకు స్వస్తి పలికి పూర్వీకులు చేసిన సేంద్రియ వ్యవసాయం చేస్తూ ప్రజలను భూమిని కాపాడాలి గో ఆధారిత వ్యవసాయం ద్వారా అంటే పాడిపంట పంటకు పాడే అవసరం కావున పశుసంపదను పెంచుతూ పశువుల బలమూత్రాలు భూమికి ఎంతో బలం భూమి ఎంతో సారవంతమై ఆ సారవంతమైన భూమిలో పండించిన పంటలు తిన్న ప్రతివారు ఆరోగ్యవంతులు అవుతారన్నారు. రైతులు పశుసంపద పెంచుతూ అదేవిధంగా చేను సెల్కాల్లో చిరుధాన్యాలు పండించాలి. అదేవిధంగా పొలాలలో పాత వంగడాలు అనగా పాతవడ్లు పండించాలి హైబ్రిడ్ పంటలకు పూర్తిగా తగ్గించాలి రసాయనికెరువులు వద్దే వద్దు హైబ్రిడ్ పంటలకు రసానికి ఎరువులు అవసరం కావున ఈ రెండిటిని పూర్తిగా నిషేధించాలని అన్నారు. ఆవులు అంతరించిపోతున్నాయి అందుకే వింత వింత జబ్బులు వస్తున్నాయి పూర్వము పసి సంపద ఎక్కువ ఉండే మన భారత దేశ స్వాతంత్రం వచ్చినప్పుడు మన జనాభా 30 కోట్లు ఆవల సంఖ్య 130 కోట్లు ఈరోజు చూసినట్టయితే మన జనాభా 140 కోట్లు ఆవుల సంఖ్య 20 కోట్లకు పడిపోయింది అందుకే ఇలాంటి వ్యాధులు ప్రబలుతున్నాయి కావున పశువుల ప్రాముఖ్యత తెలుసుకొని ప్రతి ఒక్కరు ఆవులను పోషిస్తూ సంరక్షిస్తూ కాపాడాలని సూచించారు ప్రతి రైతు దగ్గర ఒక ఆవు ఉంటే 30 ఎకరాల సేద్యం చేయొచ్చు జీవామృతం ద్వారా అలాగే ఆవు నుండి వచ్చే ప్రతి బెనిఫిట్స్ ప్రయోజనాలు ప్రజలు అనుభవిస్తే ఎంతో మేలు జరుగుతుందని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ కొనియాడారు ఆవులు ప్రజల మధ్యలో ఉంటే ఎన్నో శుభములు ఆవు ఎక్కడైతే ఉంటదో అక్కడ ఆక్సిజన్ లెవెల్స్ ఎక్కువ ఉంటాయి పాజిటివ్ ఎనర్జీ ఉంటుంది ఆవు మలమూత్రల ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి కావున మన తెలుగు రెండు రాష్ట్రాల్లో పశు సంపద ఎక్కువ ఉన్న రాష్ట్రాలుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని రైతు సంక్షేమ సేవా సంఘం అందరికీ పిలుపునిస్తుందన్నారు. అదేవిధంగా ప్రతి ఊర్లో పండ్ల చెట్లు నాటుదాం జనవరి నుండి డిసెంబర్ వరకు వచ్చే ప్రతిఫలాన్ని ప్రతి పౌరుడు వినాలి కావున మన ప్రతి గ్రామంలో ప్రతి ఇంట్లో పలు రకాల మంద చెట్లు పెంచుకోవాలి సీజర్ వారిగా వచ్చే ప్రతిఫలంలో ఎన్నో పోషకాలు మన శరీరానికి తగ్గట్టుగా ఆరోగ్యము ఇచ్చే విధంగా ఉంటాయి కావున ప్రతి ఒక్కరు వన సంరక్షణలో భాగంగా పండ్ల చెట్లను ఆరోగ్యానికి అవసరమైన ప్రతి మొక్కలను చెట్లను పెంచడం ద్వారా ఇటు ఆరోగ్యము అటు పర్యావరణము పరిరక్షించబడతాయన్నారు. ఈ పై సూచనలు మనం ప్రతి ఒక్కరూ పాటించవలసిన అవసరము ఎంతైనా ఉంది లేదంటే కొన్ని సంవత్సరాలకు భూమి జీవం కోల్పోయి భూమిమీద విత్తనము మొలకెత్తని ప్రమాదము ఉంది ఎందుకంటే రసాయన ఎరువులు భూమిని అంత పాడు చేస్తున్నాయి అలాగే ఈ రసాయనకేరుల పంటలు తిన్న ప్రతివారు అనారోగ్య పాలై ఆయుష్ దగ్గుతుంది మన పూర్వీకులు 100 సంవత్సరాలకు పైగా జీవించారు ఈరోజు చూసినట్టయితే 40. సంవత్సరాలకి అనారోగ్య పాలవుతున్నాం ఇదే కొనసాగితే మన భావితరాల పిల్లలు 20 సంవత్సరాలకే అనారోగ్య పాలవుతారు పుట్టుకతోనే రోగాలతో జన్మిస్తారు భావితరాలకు భవిష్యత్తు లేకుండా పాడైపోయే పెను ప్రమాదం పొంచి ఉంది కావున ప్రతి ఒక్కరు పౌరుడు లోక కళ్యాణం గురించి అందరూ ఆలోచించి మన రైతు సంక్షేమ సేవా సంఘం సూచనలు పాటిస్తూ మరియు మాకు మీ నుండి సలహాలు సూచనలు సహకారం అందించగలరని రైతు సంక్షేమ సేవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ ప్రతి ఒక్కరికి బాధ్యత గుర్తుచేస్తూ అందరిని కూడా ఈ మంచి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అందరికీ మనవి చేస్తున్నానాన్నారు.భూమిని కాపాడదాం పశువులను పెంచిపోసిద్ధం పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఊర్లో అన్న చెట్లు నాటుదాం భావితరాలకు ఉజ్జల బంగారు బాటలు తీద్దాం సమాజ సేవ ప్రతి పౌరుని బాధ్యతాలి గుర్తించాలన్నారు. రైతు సంక్షేమ సేవా సంఘం ముఖ్య ఉద్దేశం ఆరోగ్యకరమౌ

# అహంకారానికి ఆధార్ కార్డు, ఐడీ కార్డు కల్వకుంట్ల కుటుంబం

- కాంగ్రెస్ వాళ్ళం కట్టర్ హిందువులం బీజేపీ వాళ్లు ఎన్నికల హిందువులు
- ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్



హైదరాబాద్ మార్చి 3 (నగరనిజం న్యూ స్ ) అహంకారానికి ఆధార్ కార్డు, ఐడీ కార్డు కల్వకుంట్ల కుటుంబమనీ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ విమర్శించారు. సోమవారం గాంధీ భవన లో మీ డియా సమావేశం లో మాట్లాడుతూ కేటీఆర్ పెంపకం సరిగా లేదు కేటీఆర్ కి హరీష్ రావుతో ప్రమాదం పొంచి ఉందన్నారు. రేవంత్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకోంమేం తిట్టడం మొదలుపెడితే బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేరు పథకాలను ప్రారంభిస్తే కేటీఆర్, హరీష్ రావు చూసి ఓర్చుకోలేకపోతున్నారన్నారు. కేటీఆర్ ట్విట్టర్ వదిలి గ్రామాల్లోకి రావాలని, మతిలేని మంత్రులు గత ప్రభుత్వంలో పని చేశాడన్నారు. కాంగ్రెస్ అంటే కమిట్మెంట్, కమిట్మెంట్ అంటే కాంగ్రెస్ టిఆర్ఎస్ లాంటి వైరస్ ను రేవంత్ కూకటివేళ్లతో పెకిలించడమీ కాకుండా బీఆర్ఎస్ పార్టీని రేవంత్ పాతాళానికి తొక్కేసారన్నారు.

**● రాజాసింగ్ కి కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కౌంటర్**

కాంగ్రెస్ వాళ్ళం కట్టర్ హిందువులం బీజేపీ వాళ్లు ఎన్నికల హిందువులు మాకు మా కుటుంబం హిందుత్వాన్ని నేర్పింది రాజాసింగ్ మాకు హిందుత్వాన్ని నేర్పాల్సిన అవసరం లేదు రాజసింగ్ ఎంతో మంది హిందువులను ఇబ్బంది పెట్టారు ఎన్నికల తర్వాత బీజేపీ నాయకులను హిందువులను టిష్యూ పేపర్ లాగా పడేస్తారన్నారు. హిందుత్వాన్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుతారు కొట్లాటలు పెట్టి ఓట్లు తెచ్చుకోవడం బీజేపీకి తెలుసు మేం ప్రతిరోజూ అమ్మవారికి, శ్రీ రాముడికి, శివుడికి పూజా చేసి బయటకి వస్తా మన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో నైపుణ్యం కలిగిన చిన్న కళాకారులకు మినీ ఇండస్ట్రియల్ పార్క్

- పేద కళాకారులు మరియు నైపుణ్యం కలిగిన యువతకు ఉచిత ప్లాట్లు
- ఆల్ ఇండియా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మైనారిటీస్ కమిటీ ఎస్ జెడ్ సయీద్



హైదరాబాద్ ,మార్చి 3 (నగరనిజం న్యూస్ ) ఆల్ ఇండియా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మైనారిటీస్ కమిటీ చిన్న కళాకారులు మరియు నైపుణ్యం కలిగిన వ్యక్తులకు మద్దతుగా మినీ-ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తోంది. ఇందుకు గాను సంగారెడ్డి జిల్లాలో 240 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. నైపుణ్యం కలిగిన వ్యక్తులకు ప్లాట్లు ఉచితంగా కేటాయించబడతాయని కమిటీ ఛైర్మన్ సయీద్ నేడొక ప్రకటనలో తెలిపారు..ఈ ప్రయోజనం కోసం. ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూమి సంగారెడ్డి మరియు జహీరాబాద్ రెండింటి నుండి 25 కి.మీ , సదాశివపేట నుండి 12 కి.మీ దూరంలో ఉంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఒక పారిశ్రామిక షెడ్ లేదా వర్క్‌స్పేస్ ఏర్పాటు చేయడానికి 60-గజాల ప్లాట్ (540 చదరపు అడుగులు) కేటాయించబడుతుందాని తెలిపారు.ఈ చొరవ ఖుద్ కమావో - ఖుద్ ఖావోగా ప్రసిద్ధి చెందిన స్వయం సహాయక పథకంలో భాగంగా ఉంది, ఇది 2008 నుండి నిరుద్యోగ యువతకు చిన్న పరిశ్రమలను స్థాపించడానికి వనరుల గురించి శిక్షణను అందించడం ద్వారా వారికి మద్దతునిస్తుంది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం మరియు చిన్న నైపుణ్యం కలిగిన కార్మికులకు పారిశ్రామిక స్థలాలకు అధిక అద్దెలు చెల్లించాల్సిన అవసరం లేకుండా వస్తువులను ఉత్పత్తి చేయడానికి మరియు విక్రయించడానికి అవకాశం కల్పించబడుతుంది.దేశవ్యాప్తంగా అర్హులైన వ్యక్తులకు మొత్తం 14,000 ప్లాట్లు పంపిణీ చేయబడతాయి. ఆసక్తి గల వ్యక్తులు తమ పేరును మరియు వాట్సాప్ నంబర్‌ను aissimc@gmail.comకు పంపాలని సయీద్ కోరారు. లేదా 9849932346కు WhatsApp ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భారతదేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గౌరవించేందుకు ఈ పార్కుకు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి పేరు పెట్టనున్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు సబ్‌కమిటీని ఏర్పాటు చేస్తున్నారు. కమిటీ ఆమోదం కోసం త్వరలో సమగ్ర నివేదికను ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి సమర్పించనుంది.

# వికసితభారతంలో విజ్ఞానధార

ద



హైదరాబాద్ మార్చి 3 (నగరనిజం న్యూ స్ ): డాక్టర్ భారత రవీందర్ సైన్స్ రచయిత పర్యావరణనిపుణుడు భారతదేశంలో శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి 5000 ఏండ్ల చరిత్ర ఉంది . తొలి మానవుడు రాతిపని , వ్యవసాయం , పశుపోషణ , కుండలతయారి చెక్కపని పడవల తయారి , విమానయానం వంటి సాంకేతికలను అభివృద్ధి చేశారు . సున్నా ఆవిష్కరణ చతురస్రాలు దీర్ఘ చతురస్రాల భావనలు బీజ గణితసూత్రాలు ఖగోళ శాస్త్రం అదిబౌతిక శాస్త్రంభావనలు మరియు ఇనుము ఉక్కు ఆవిష్కరణలు వంటివి శాస్త్రసాంకేతికరంగంలో ప్రాచీనభారతదేశం సాధించిన కొన్ని విజయాలు . నేటికి మన విజ్ఞానం సాంప్రదాయ విజ్ఞానం యొక్క శాస్త్రతార్కికంపై ఆధారపడి ఉంది . అయితే 21 వ శతాబ్దంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం నిర్మాణాత్మక కార్యకలాపాలకే కాకుండా విద్వంసక ఆవిష్కరణలకు అసాంఘిక కార్యకలాపాలకు కారణమవుతుండంతో మెరుగైన శాస్త్ర సమాజనిర్మాణం కోసం శాంతి అభివృద్ధిలను ఆకాంక్షిస్తూ యునెస్కో నిర్ణయం మేరకు ప్రతి సంవత్సరం నవంబర్ 10న ప్రపంచసైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము . 2024 సంవత్సరంలో గ్లోబల్ సైన్స్ ఫర్ గ్లోబల్ వెల్ బీయింగ్ అనే ఇతివృత్తంతో జరుపుకొన్నాము . గ్రీన్ ఎకానమి డిజిటల్ ఎకానమిలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిశోధనాత్మక శాస్త్రీయ సమాజాన్ని అభివృద్ధి పరచాలని యునెస్కో తాజాగా వరల్డ్ సైన్స్ రిపోర్ట్ లో తెలిపిన విషయం విదితమే . ప్రముఖ భారతీయ బౌతికశాస్త్రవేత్త నోబెల్ బహుమతి గ్రహీత చంద్రశేఖర వెంకట రామన్ 1928 ఫిబ్రవరి 28 రామన్ఎఫెక్ట్ కనుగొన్నందుకు గుర్తుగా మన దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవం నిర్వహించుకొంటున్నాము . ఈ ఏడాది “ వికసిత భారత్ -2047 కోసం సైన్స్ మరియు అవిష్కరణలలో ప్రపంచనాయకత్వం కోసం భారతీయయువతకు సాధికారత కల్పించడం “ అనే నినాదంతో జాతీయవిజ్ఞానశాస్త్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము . నిత్యజీవితంలో శాస్త్ర విజ్ఞానం ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి పాఠశాలస్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యార్థులు పరిశోధకులలో ప్రజలలో సైన్స్ పట్ల ఆసక్తి అనురక్తులను పెంపొందించడానికి కేంద్రప్రభుత్వ డిపార్ట్మెంట్ అఫ్ సైన్స్ మరియు పలు జాతీయపరిశోధనసంస్థల అధ్వర్యంలోఅనేకకార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి . ఈ పరిశోధనాకార్యక్రమాల అంతిమలక్ష్యం విశ్వాసాలతో పోరాటం కాదు వాస్తవాలను ఆవిష్కరించడం అని గమనించాలి . మన దేశంలో మొదటిసారిగా భారత ప్రభుత్వం 1958 సంవత్సరంలో అనంతరం 1983 , 2003 , 2013 సంవత్సరాల్లో జాతీయ సైన్సు విధానాలను ప్రకటించి సైన్స్ ను ప్రోత్సహించింది . 2013 వ సంవత్సరంలో లో సైన్సు-టెక్నాలజీ- ఇన్నోవేషన్ -2013 పాలసీని ప్రవేశపెట్టి 2020 నాటికి శాస్త్రసాంకేతికరంగంలో తొలి ఐదు దేశాల్లో ఒకటిగా నిలబడాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగింది . కోవిడ్-19 నేపథ్యంలో 2020 లో సైన్స్-టెక్నాలజీ ఇన్నోవేషన్ -2020 అను నూతన సైన్స్ పాలసీని కేంద్రం ప్రవేశపెట్టి ఆత్మనిర్భర్ భారత్ లో కీలకాంశాలైన సమ్మిళిత వృద్ధి , సుస్థిర పర్యావరణం , ఆరోగ్యసంరక్షణల కొరకు కృషి సల్పుతున్నది . మన దేశం సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు బయో టెక్నాలజీ రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించడానికి , ఆవిష్కరణ పరిశోధన స్థిరమైన అభివృద్ధిలో గ్లోబల్ లీడర్ ఎదగాలనే లక్ష్యంతో బయోటెక్నాలజీ ఫర్ ఎకానమీ , ఎన్విరాన్మెంట్ అండ్ ఎంప్లాయ్ మెంట్ ( బయో ఈ-3 )మరియు విజ్ఞాన్ ధార అను రెండు మెగాబెంచ్ మార్క్ శాస్త్ర సాంకేతిక పథకాలను ఆగస్టు -2024 లో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టింది . విజ్ఞాన్ ధార పథకం దేశంలో ప్రధానంగా సైన్స్ అండ్ టెక్నాలజీ అవస్థాపన పరిశోధన అవిష్కరణలను పెంపొందించడంపై దృష్టి పెడుతుంది .

**● విజ్ఞాన్ ధారతో విశేషప్రగతి :**

విజ్ఞాన్ ధార అనేది శాస్త్రీయపరిశోధన , ఆవిష్కరణలు మరియు సాంకేతిక అభివృద్దిని మరియు సైన్స్ , టెక్నాలజీ , ఇన్నోవేషన్లను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఒక సమగ్రమైన ప్రగతిశీల ఏకీకృత విలీన పథకం . 1 సైన్స్ అండ్ టెక్నాలజీ , ఇన్స్టిట్యూషనల్ అండ్ హ్యూమన్ కెపాసిటీ బిల్డింగ్ 2 . రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ 3. ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ డెవలప్మెంట్ అను మూడు కేంద్రీయ శాస్త్ర సాంకేతిక గొడుగు పథకాల విలీనంతో ఏర్పడ్డ ఏకీకృత పథకమే విజ్ఞాన్ ధార కార్యక్రమం . 2024 ఆగస్టులో అమోదించబడిన ఈ మెగా కార్యక్రమం కేంద్ర విజ్ఞానశాస్త్ర మరియు టెక్నాలజీ విభాగం అధ్వర్యంలో అమలు చేయబడుతుంది . ఇది సైద్ధాంతిక జ్ఞానం మరియు సామజిక ఆచరణాత్మక అనువర్తనంల మధ్య అంతరాన్ని తగ్గించడం , యువతలో శాస్త్రీయ విచారణ మరియు ఆవిష్కరణల సాంస్కృతిక పునాదులను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది . దేశంలో శాస్త్రసాంకేతిక విజ్ఞానాన్ని నవకల్పనల సంబధితవ్యవస్థలను బలపరిచే దిశలో సైన్స్ మరియు టెక్నాలజీ తాలుకు సామర్థ్యనిర్మాణంతో పాటు పరిశోధన నవకల్పన మరియు సాంకేతిక వికాసాలను వినియోగించడం విజ్ఞాన్ ధార కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం . ఈ కార్యక్రమం అమలుకు 15 వ ఆర్థిక సంఘం కాలం 2021- 22 నుండి 2025- 26 వరకు 10579.84 కోట్ల రూపాయలు ప్రతిపాదిత వ్యయంగా ఉంది . ఈ పథకం అమలులో భాగంగా విద్యాసంస్థలో సకల సదుపాయాలతో కూడిన పరిశోధన అభివృద్ధి ప్రయోగశాలలు మరిన్ని ఏర్పాటవుతాయి .

పాఠశాల స్థాయి ప్రాజెక్ట్ ల నుండి ఉన్నతవిద్య వరకు సైన్స్ అండ్ టెక్నాలజిలో ఆసక్తి , నైపుణ్యాలను పెంపొందించడానికి శాస్త్రప్రదర్శనలు శాస్త్రఉత్సవాలు వర్క్ షాప్స్ పోటీలు కాన్ఫరెన్స్ లు పబ్లిక్ లెక్చర్స్ ఉపాధ్యాయశిక్షణ , స్కాలర్ షిప్స్ వంటి కార్యకాలాపాలకు విజ్ఞాన్ ధార సపోర్ట్ చేస్తుంది . స్టార్టప్ లకు మద్దతునిస్తుంది . అధునాతన మౌలికపరిశోధనను ప్రోత్సహిస్తుంది . యువ పరిశోధకులకు , శాస్త్రవేత్తలకు పరిశోధనా గ్రాంట్లను , ఇన్ఫ్రాస్ట్రక్చర్ అందజేస్తుంది . చంద్రయాన్-3 వంటి అరుదైన పరిశోధనలతో విశేషప్రతిభ కనబరచిన యువశాస్త్రవేత్తలకు విజ్ఞాన్ యువ , విజ్ఞాన్ రత్న రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారాలను ప్రధానంచేస్తుంది . శక్తి జలం పర్యావరణం వంటి రంగాలలో సాధించిన విజయాలను మానవజాతి ప్రయోజనకారిగా ఉండేటట్లు మలుస్తుంది . మహిళల భాగస్వామ్యాన్ని, లింగ సమానత్వాన్ని పెంచేందుకు ఏకోన్ముఖ ప్రయాసలను చేపడుతుంది . అంతర్జాతీయస్థాయిలో ద్వైపాక్షిక , బహుపాక్షిక సహకారం ద్వారా సమన్వయభరిత పరిశోధనకు పాటుపడుతుంది . పరిశ్రమలు మరియు జాతీయాభివృద్ధి అవసరాలతో శాస్త్రీయపరిశోధనలను అనుసంధానించడం ద్వారా మేక్ ఇన్ఇండియా సైన్స్ ఇండియా డిజిటల్ఇండియా , ఆత్మ నిర్భర్ భారత్ వంటి జాతీయ ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి అనుగుణంగా ఈ కార్యక్రమం తోడ్పడుతుంది . ఈ పథకంలోని పరిశోధన అభివృద్ధి అంశాలు అనుసంధాన్ నేషనల్ రిసెర్చ్ ఫౌండేషన్ తో సమన్వయమవుతాయి . ఈ కృషిఅంతా కూడా 2047 సంవత్సరానికల్లా అభివృద్ధి చెందిన వికసిత భారత్ ను అవిష్కరించాలన్న దార్శనికతకు అద్దం పడుతున్నది . మానవునికి సైన్స్ ఒక వరం , దానిని వక్రీకరించ వద్దు అన్న డాక్టర్ అబ్దుల్ కలం మాటలు అక్షరాల నిజం .

**రిసెర్చ్ ఇండియా లక్ష్యంగా :**

మన దేశం ప్రపంచ శాస్త్ర సాంకేతిక రంగంలో అద్భుతమైన పురోగతి సాధించింది . గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ 2024 లో 39 వ స్థానం , గ్లోబల్ మేధో సంపత్తి ఫైలింగ్ లో 6 వ స్థానాన్ని పొందింది . సైన్స్ ఇండియా సాధనకు శాస్త్ర సాంకేతిక పరిశోధనలు స్థానిక పరిస్థితులు అవసరాలకు తగ్గట్లు పరిష్కారమార్పులనుఅందచేయడం కోసం శాస్త్ర సాంకేతిక విప్లవం తప్పక స్థానికతను సంతరించుకోవాలి . దేశంలో కొన్ని రాష్ట్రాల స్కూళ్ళల్లో అమలవుతున్న స్పేషియల్ థింకింగ్ ప్రోగ్రాం ను అన్ని రాష్ట్రాలకు విస్తరించాలి . తక్కువ ఖర్చుతో కూడిన ఆరోగ్యసంరక్షణ గృహనిర్మాణం స్వచ్ఛమైన గాలి నీరు శక్తి , వ్యవసాయ ఉత్పాదకత , ఫుడ్ ప్రాసెసింగ్ మరియు పర్యావరణ రంగంలో ఉన్న సమస్యలను తీర్చడం కోసం శాస్త్రవేత్తలు దీక్షా బద్దులు కావాలి . క్వాంటం కంప్యూటింగ్ ఆర్టిఫిషియల్ఇంటలిజెన్స్ జియోస్పేషియల్ టెక్నాలజీ , వాతావరణ పరిశోధనలలో యువప్రతిభను మరింతగా ప్రోత్సహించాలి . యువపరిశోధకులు వినూత్న ఆలోచనలతో పరిశోధనలతో నోబెల్ బహుమతి రేసులో ముందుండడానికి కృషి జరగాలి . సమకాలిన పరిశోధన ఫలితాలను తెలుసుకునేందుకు యువ విద్యార్థులు ఒక రోజు సైంటిస్ట్ గా మారి జాతీయ పరిశోధన సంస్థలను సందర్శించాలి . శాస్త్రీయ ఆలోచనలు అన్వేషణాతత్వం పెంపొందించబడటం వల్ల అనేక ఆధునిక సామజిక సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది . ప్రముఖ అమెరికన్ శాస్త్రవేత్త స్టీవెన్ వీన్ బర్గ్ చెప్పినట్లు ఈ యుగానికి చెందిన ఏ సామాజిక సమస్యనైనా ఎదుర్కొని సాధించడం కేవలం సైన్స్ వల్లనే సాధ్యమవుతుంది అన్న మాటలు అందరికీ ఆచరణాత్మక స్ఫూర్తిదాయకం కావాలి . బయో ఈ 3 మరియు విజ్ఞాన్ ధార అమలుతో దేశం శాస్త్ర సాంకేతిక రంగంలో సర్వతోముఖాభివృద్ది చెందటంతో పాటు 2047 నాటికి వికసిత భారత్ ఆలోచన సాకారమవుతుంది .

**వ్యాసకర్త : డాక్టర్ భారత రవీందర్ ( సెల్ నం 9912536316 )**

# బీరప్ప ఆలయ నిర్మాణానికి రూ.51వేల విరాళం చేసిన బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కడాల శ్రీశైలం



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 3 నగర నిజం కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప ఆలయ నిర్మాణానికి బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కడాల శ్రీశైలం రూ.51 వేల రూపాయలను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెస్ సత్యనారాయణ చేతుల మీదుగా విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగవంతుడి కృప భక్తులందరూ చల్లగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కడాల శ్రీశైలం అన్నారు.అందువల్ల నా వంతు సహాయ అర్థం గా నేను చిన్న సహాయాన్ని అందిస్తున్నాను. ఆ భగవంతుడి కృపతో మున్ముందు అనేక దైవ కార్యక్రమాలకు చెనుకుంటాను అని సంతోషం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 3 నగర నిజం :ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 133 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు , ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినికిడి సమస్యను సాంకేతికతతో అధిగమిద్దాం

- ఈఎన్టీ సమస్యలను ఆరోగ్య శ్రీలోకి తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం
- వరల్డ్ హియరింగ్ దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మర్చి 3 నగర నిజం: వినికిడి సమస్యను సాంకేతికతతో అధిగమిద్దామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఒక శబ్దాన్ని వినగల్గడం అనేది భగవంతుడు మన అందరికి ఇచ్చిన గొప్ప వరమని ఆమె పేర్కొన్నారు. కానీ, కొన్ని ప్రత్యేక సమస్యలు వల్ల మన సమాజంలోనే కొంతమంది వినికిడి లోపాన్ని కల్గి ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అయితే, అటువంటి వారికి మనమంతా అండగా నిలిచి... సహకరించాల్సిన అవసరం చాలా ఉందని మంత్రి నొక్కి చెప్పారు. ఎందుకంటే, ఈరోజు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో వినికిడి లోపమనే సమస్య కూడా చాలా ప్రధానమైనదని చెప్పారు. ఈ సమస్య వల్ల ప్రపంచవ్యాప్తంగా... ముఖ్యంగా మన దేశంలోనూ ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రపంచ జనాభాలో 5% కంటే ఎక్కువ మందికి (సుమారు 43 కోట్లు) వినికిడి లోపంతో బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయని స్పష్టం చేశారు. 2050 నాటికి 70 కోట్లకు పైగా వ్యక్తులు, లేదా ప్రతి పది మందిలో ఒకరు, వినికిడి లోపంతో బాధపడుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాలు వెల్లడిస్తున్నట్టు వివరించారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ మా ఇ.ఎన్.టి ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ పోస్టర్ ను ఆవిష్కరించి, శస్త్ర చికిత్సను విజయవంతం చేసుకున్న చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అనంతరం వైద్యులను సత్కరించి, ప్రసంగించారు. సాధారణంగా చెవి వ్యాధుల చుట్టూ ఉన్న అపోహలు తొలగించేందుకు నడుం బిగించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. వినికిడి లోపానికి గల అనేక కారణాలను సరైన జాగ్రత్తతో నివారించవచ్చని చెప్పారు. వినికిడి లోపం ఉన్నవారికి సకాలంలో, తగిన మేరకు చికిత్స చేయించుకుంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయవచ్చని చెప్పారు. సరైన చర్యలు తీసుకుంటే బాల్యంలో కనీసం 60% వినికిడి లోపాన్ని నివారించవచ్చని అన్నారు. దీనికి కావాల్సిందల్లా అవగాహన మాత్రమేనని చెప్పారు. మా ఇ.ఎన్.టి లో 700 పైగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడం హర్షణీయం అన్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రజలకు సేవ చేసే ప్రయత్నానికి ప్రభుత్వ సహకారం ఎప్పుడు ఉంటుదని తెలంగాణ రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఏ వ్యాధికైనా ముందస్తూ వైద్య పరీక్షలు చేయించుకోవాలనీ దీనికి ప్రభుత్వ,ప్రైవేటు రంగాలకు సంబంధించిన వారితో పాటు స్వచ్ఛంద సంస్థలు సహకారం తీసుకుని అవగాహన కల్పిస్తూ,ఈ వ్యాధిని నియంత్రణకూ కలసి కట్టుగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే మానవతా దృక్పథంతో ఆలోచించి రూపాయికే వైద్యం అందించే వైద్యునిగా పేరుపొందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకూ ఇవే వైద్య సేవలు అందలానే తపనతో ఆరోగ్య శ్రీ కీ శ్రీకారం చుట్టారనీ గుర్తు చేస్తూ, ఈ శస్త్ర చికిత్స విధానం అందరికీ అందాలనే అంశంపై మంత్రివర్గంతో పాటు సందర్భం వచ్చినప్పుడు ముఖ్యమంత్రితో కూడా చర్చిస్తానని ఆరోగ్యశ్రీలో ఈ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విషయాన్ని ప్రస్తావిస్తానని మంత్రి తెలిపారు. కాగా, ఈ కార్యక్రమంలో మా ఈఎన్టీ గ్రూప్ చైర్పర్సన్ సునీత కుమార్ ఆసుపత్రి ఎండీ మేఘనాథ్, ఈఎన్టీ ఆసుప్రతి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలబాలికలకు స్పోర్ట్స్ శిక్షణ

- జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి3 నగర నిజం :గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2025-26 విద్య సంవత్సరానికి వాటర్ స్పోర్ట్స్ అకాడమీ (క్రీడా పాఠశాల లో) బోయినపల్లి నందు కాయకింగ్, కేనోయింగ్, ఫెన్సింగ్ మొదలైన వాటర్ స్పోర్ట్స్ నందు గిరిజన బాల బాలికలకు శిక్షణ ఇవ్వడం జరుగతుంది. ఈ పాఠశాల లో 5వ తరగతి లో (బాలురు-10,బాలికలు-10), మరియు మిగిలినపాయిన 6వ తరగతి(బాలురు-3,బాలికలు-1), 7వ తరగతి(బాలురు-5,బాలికలు-2), మరియు 8వ తరగతి(బాలురు-1,బాలికలు-3) అడ్మిషన్ల ప్రవేశానికి గాను విద్యార్థిని విద్యార్థుల ఎత్తు, బరువు స్టాండింగ్ బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో.30మీ. ఫ్లయింగ్ స్టార్ట్. ఫ్లెక్సీబిలిటీ టెస్ట్ 800మీ. పరుగు పందెం పోటీలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా పై ఖాళిలకు ఇంగ్లీష్ మీడియం నందు ప్రవేశాలు కల్పిస్తారు. ఈ పాఠశాల లో ప్రవేశానికి గాను ఐ టి డి ఏ మైదాన ప్రాంత జిల్లాలకు సంబందించిన బాలబాలికలు అర్హులు ఈ వాటర్ స్పోర్ట్స్ పాఠశాల లో శిక్షణ పొందు బాల బాలిక లకు ప్రత్యేకమైన ఆహారం, వసతి, స్పోర్ట్స్ దుస్తులు, షూస్ మరియు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఆసక్తి కలిగిన గిరిజన బాలబాలికలు రెండు (2)పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, స్కూల్ బోనఫైడ్, ఆధార్ కార్డు జీరాక్స్ సర్టిఫికెట్స్ తో తేది 09.03.2025 వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం,వికారాబాద్ నందు మరియు ఈ క్రింద పేర్కొన సమీప కార్యాలయం నందు నీర్ణిత సమయం లో దరఖాస్తు చేసుకొనవలెను.మరిన్ని వివరాలకు 8639388553 కి సంప్రదించగలరు.

| క్ర.సం | ఎంపిక స్థలము | ఇన్ ఛార్జ్ అధికారి | ఫోన్ నెంబర్ |
|---|---|---|---|
| 1 | గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, మర్పల్లి | టి.కుమార్ | 9542972094 |
| 2 | గిరిజన బాలుర వసతి గృహం, కుల్కచర్ల | ఆర్.రాజేందర్ | 9959293604 |
| 3 | గిరిజన బాలికల వసతి గృహం, తాండూర్ | ఆర్.భాగ్య లక్ష్మి | 9701487643 |
| 4 | గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, బొంరాస్పేట్ | నవనీత | 6305674797 |

# ప్రారంభమైన దివ్యాంగుల సహాయ ఉపకరణముల శిబిరం

- మొదటిరోజు శిక్షణ శిబిరానికి హాజరైన సాంఘిక సంక్షేమ అధికారి ఉమా హారతి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 3 నగరనిజం: మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణములకై మొదటిరోజు ఎంపిక శిబిరం స్థానిక ధర్మవిద్యాలయం స్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ మొదటిరోజు శిక్షణ శిబిరానికి అసి స్టెంట్ ట్రైని కలెక్టర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి ఉమా హారతి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ శిబిరానికి వచ్చే ప్రతి ఒక్క దివ్యాంగులు ,సదరం సర్టిఫికెట్, బీపీఎల్ రేషన్ కార్డ్, యుడిఐడి కార్డు మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించడం జరిగింది, భారత ప్రభుత్వ ఏడీఐపీ పథకం కింద గుర్తించబడిన, అర్హత కలిగిన దివ్యాంగులకు ఉచితంగా సహాయక ఉపకరణాలు అయిన బ్యాటరీ వీల్ చైర్స్, మోటరైజ్డ్ ట్రై సైకిల్స్, హ్యాండ్ ప్రొఫైల్డ్ ,ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్ వంటి సహాయక పరికరాలను ఈ శిబిరంలో ఎంపికైన దివ్యాంగులకు అందివ్వడం జరుగుతుందని పై సహాయక ఉపకరణాలు పొందుటకు కనీసం 40 శాతం వైకల్యం తప్పనిసరిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు. మొదటిరోజు ఎంపిక శిబిరానికి 108 మంది దివ్యాంగులు వివిధ సహాయ ఉపకరణాల కోసమై అప్లై చేసుకోవడం జరిగిందని ఈరోజు హాజరు కాని దివ్యాంగులకు ఇంకా రెండు రోజులు తేదీ 4.03.2025 మరియు 05.03.2025 ఇదే ధర్మ విద్యాలయం స్కూల్ లో ఎంపిక శిబిరం ఉంటుంది కాబట్టి ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్, జహీరుద్దీన్, రాములు, అలిమ్కో ప్రతినిధులు, మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది హాజరు కావడం జరిగింది.

# ఒక్క నెలలోనే 46,62,375 రూపాయల వాహనాల టాక్సీ వసూలు

- ట్యాక్స్ చెల్లించని వాహనదారులు ఆన్లైన్, మీ సేవ ద్వారా చెల్లించాలి
- జిల్లా రవాణా శాఖ అధికారి పి వెంకట్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 3 నగరనిజం: వికారాబాదీ జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖలో ఫిబ్రవరి 2025 సంవత్సరం ఒక్క నెలకిగాను ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలను సీజ్ చేసే 46,62,375 రూపాయల జరిమానాను ఒక్క నెలలోనే వసూలు చేయడం జిరిగిందని జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా ట్యాక్స్ చెల్లించని వాహనదారులు ఆన్ లైన్ లో లేదా మీసేవా ద్వారా ట్యాక్స్ చెల్లించాలని ఆయన తెలిపారు. ట్యాక్స్ చెల్లించనీ వాహనాల్లో ఎక్కువగా మధ్య, చిన్న వాహనాలు వాహనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహనాన్ని వారి మొబైల్ నెంబర్ కి లింక్ చేసుకోవాలని, తద్వారా వాహనానికి సంభందించిన సమాచారం, ఫిటెనెస్, రెన్యువల్, టాక్సీ పేమెంట్స్ మొదలగు సమాచారం మొబైల్ ఫోన్ ద్వారా పోందవచ్చని అయన ఆ ప్రకటనలో తెలిపారు.

# టెన్త్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

- హాస్టల్ భవనంపై దూకిన బాలిక
- వైస్ ప్రిన్సిపల్ హేళన మాటలకు మనస్థాపం చెందిన బాలిక
- కొత్తగడి రెసిడెన్షియల్ స్కూలును సందర్శించిన చిగుళ్లపల్లి రమేష్ కుమార్
- విద్యార్థినికి అండగా ఉంటాం
- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ కుమార్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 3 నగర నిజం :తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు కొత్తగడి రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించిన వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థికి అండగా ఉంటామని చిగుళ్లపల్లి రమేష్ కుమార్ అన్నారు.వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడి సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ లో టీచర్ వేదింపులు భరించలేక పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నం చేసుకుందని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి రావడం జరిగింది. అందుకు వెంటనే స్పందించిన ఆయన విద్యార్థిని పరిస్థితి ఎలా ఉంది, ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోవడానికి గల కారణాలు ఏంటి అని వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే హాస్టల్ దగ్గర విద్యార్థిని తల్లిదండ్రులు ధర్నా చేస్తున్నారని తెలియడంతో స్పీకర్ ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి వెళ్ళిన చిగుళ్లపల్లి రమేష్ కుమార్ విద్యార్థినితో మాట్లాడి ఏం జరిగిందో అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ తో మాట్లాడి జరిగిన సంఘటనపై ఆరా తీయడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్వయంగా విద్యార్థినితో ఫోన్లో మాట్లాడి మీకు నేను అండగా ఉంటానని, ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని బాధ్యులను శిక్షిస్తుందని భరోసా ఇచ్చారు.

# ఫిలింసిటీలో ఇంటి స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.జగన్
- ముకునూర్ లో ఇళ్ళ స్థలాల కమిటీ ఏర్పాటు



ఇబ్రహీంపట్నం, మార్చి 3 ( నగరనిజం ) : రామోజీ ఫిలింసిటీలో ఇంటి స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.జగన్ తేల్చి చెప్పారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ముకునూరు గ్రామంలో రామోజీ ఫిలింసిటీ ఇంటి స్థలాల పోరాట కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 17 ఏళ్లుగా ఇంటి స్థలాల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఇంకా ప్రజల ఓపికను పరీక్షించాలనుకుంటే అధికారులకు, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. 2007 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 670 మంది పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు కట్టుకోవడానికి ప్రొసిడింగ్స్ కూడా ఇచ్చారని గుర్తు చేశారు. ఆయన మరణం తర్వాత ఇంటి పట్టాలను అధికారులు తిరిగి తీసుకున్నారన్నారు. ఇంటి స్థలాలను రామోజీ యాజమాన్యం కబ్జా చేసిన పట్టించుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని, అధికారులు, ప్రభుత్వం రామోజీ యాజమాన్యానికి లొంగిపోయారన్నారు. చర్చల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వెంటనే లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో త్వరలోనే లబ్ధిదారులకు ఇచ్చిన ఇంటి స్థలాలను సీపీఐ(ఎం) నాయకత్వంలో స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. అనంతరం 10 మంది సభ్యులతో ఓ.కృష్ణ, పాశం సువర్ణ, ఎన్.సంతోష, సత్తమ్మ, పద్మ, యాదమ్మ, ఇందిరమ్మ, హబీబా, స్వరూప, అండాలు మరికొంత సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఉన్నారు.

# రైతులకు వెన్నుదన్నుగా సహకార సంఘాలు

- రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలి
- రైతు సంక్షేమమే సహకార సంఘాల ధ్యేయం
- రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



ఇబ్రహీంపట్నం, మార్చి 3 ( నగరనిజం ) : రైతులకు వెన్ను దన్నుగా సహకార సంఘాలు నిలుస్తున్నాయని రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. రైతు సంక్షేమమే రైతు సేవా సహకార సంఘం యొక్క ప్రధాన ధ్యేయమని అన్నారు. సోమవారం తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం యొక్క పాలకవర్గ సమావేశం సంఘం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన సంఘం ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఇట్టి సమావేశంలో 13 మందిని నూతన సభ్యులుగా చేర్చుకున్నారు. 17 మంది రైతులకు రూ. 1 కోటి 50 లక్షల రూపాయలు అప్పులు మంజూరు చేశారు. సంఘం 2024 - 25 ఆర్థిక సంవత్సరం, త్రైమాసిక జమ ఖర్చులు లెక్కలు ఆమోదించారు. అనంతరం సంఘ సభ్యుల సంక్షేమం కొరకు ఇతర అభివృధి కార్యక్రమాలు చేయుటకు ఆమోదించారు. ఈ సందర్భంగా సంఘం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ... రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రైతు సేవా సహకార సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రైతు సంక్షేమమే సంఘం యొక్క ప్రధాన ధ్యేయమని అన్నారు. సహకార సంఘాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. రైతుల ఆర్థికాభివృద్దే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. రైతులను ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు సహకార సంఘాలు కృషి చేస్తాయని తెలిపారు. సమావేశంలో రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్, డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి, సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, సంఘం డైరెక్టర్లు కొంద్రు స్వప్న శ్రీనివాస్, చెక్క లక్ష్మమ్మ, సామ సంజీవ రెడ్డి, నర్సింగ్ రావు, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణరెడ్డి, సామ సత్యనారాయణ రెడ్డి, సీఈవో వై. రాందాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ నూతన దేవాలయం , బొడ్రాయి పండుగ కు 50వెల విరాళం అందజేత



మార్చ్ 03, (నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం నాగారం గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి నూతన దేవాలయ నిర్మాణం మరియు నూతన నాభి శిల (బొడ్రాయి) ఏర్పాటు చేయాలనీ గ్రామస్తులు నిర్ణయం తీసుకున్నారు.ఈ దేవాలయం నిర్మాణం కొరకు మరియు బొడ్రాయి పండుగ కోసం కీర్తిశేషులు రావుల నిర్మలమ్మ రావుల సుధాకర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ రావుల సాయి ప్రసాద్ రెడ్డి కోడలు శ్రీమతి రావుల నాగరాణి (నాగారం) దంపతులు 50 వెల నూట పదహారు రూపాయల విరాళం ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు మచ్చేందర్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి తెలియజేశారు.అదే విధంగా విరాళం ఇచ్చిన దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# గోడౌన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం : మార్చి 3, (నగర నిజం ప్రతినిధి): భద్రాద్రి కోత్తగూడెం జిల్లా పాల్వంచ లోని గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా తనకి చేశారు.ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే అంశంపై కూడా ఆయన సందర్భంగా ఆరా తీశారు గోదాముల్లో మిల్లర్లు అప్పగిస్తున్న సన్న బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు ఈ సన్న బియ్యాన్ని పరిశీలించారు హామాలీల సమస్యలను తెలుసుకున్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులకి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలి

- తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ ఉద్యమము.



ఖమ్మం మార్చి 3, ( నగర్ నిజం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మయూరి సెంటర్ అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ ఉద్యమకారులు పోస్ట్ కార్డ్ మీద కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామీలైన ప్రతి ఉద్యమకరుడికి 250 చ: గ: స్థలాన్ని , 25వేల పెన్షన్ సౌకర్యం , గృహ నిర్మాణం కొరకు 10లక్షల రూపాయల నగదు లను వెంటనే అమలు చెయ్యాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసి పోస్ట్ బాక్స్ లో వెయ్యడం జరిగింది . 33జిల్లాలో ఉన్న తెలంగాణ ఉద్యమ కారులు అందరూ తమ తమ జిల్లాల్లో ఈ పోస్ట్ కార్డ్ ఉద్యమము ద్వారా పోస్ట్ కార్డ్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ చేస్తున్నారు . కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారి మానిఫెస్టో లో గత ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకరులకి పైన తెల్పిన హామీలను 6 గ్యారంటీల క్స్కిమ్ లో పొందుపరచడం జరిగింది . కాబట్టి ఆ హామీలను అమలు చెయ్యాలని కోరుతూ పోస్ట్ కార్డ్ ఉద్యమము ప్రారంభం చేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా "కె.వి.కృష్ణారావు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య మరియు ఉద్యమకారులు గుంతేటి వీరభద్రమ్ బచ్చల పద్మ చారి పెల్లూరి విజయ్ కుమార్ రవిచంద్ర చౌహాన్ షేక్ నాగుల్ మీరా షేక్ అబ్బాస్ అలి బురాన్ ఆసిఫ్ శ్రీనివాస్ నాయక్ బాలిని భాస్కరరెడ్డి దేవిరెడ్డి విజయ్ భట్టు రాజేందర్ నాయక్ బెల్లంకొండ నాగేశ్వరావు రాము గౌడ్ వల్లేపు సోమరాజు యాకూబ్ గాలి రాము గౌడ్ ఆంకాలు శ్రీనివాస్ విజయ్ గద్దే వెంకట్రామయ్య రెడ్డేబోయిన వరలక్ష్మి కొరివి ధనలక్ష్మి కామని అనంతలక్ష్మి స్వరూప ధనలక్ష్మి జయ తదితరులు పాల్గొన్నారు.

# పొదిల పార్వతి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం : మార్చి 3, ( నగర నిజం ప్రతినిధి ): యాదవ సంఘం నాయకులు పొదిల చిన్న పాపారావు సతీమణి పొదిల పార్వతి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఈరోజు జరిగిన వారి దర్శన కర్మ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లాఅఖిలభారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తోడుగా నీడగా ఇన్నాళ్లు తనతో జీవితాన్ని పంచుకొని చివరి దశలో సతీమణిని కోల్పోవడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు పాపారావును కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు కార్యకర్తలు కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల గురించి ప్రస్తావించగా అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా కొత్త రేషన్ కార్డులు ఇండ్లు కొత్త పింఛన్లు మంజూరు అవుతాయని దయాకర్ రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగొర్ల హనుమంతరావు చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య గోసు మధు తోడేటి లింగ రాజు పొదిల సతీష్ పొదిల తిరపయ్య పొదిల భూపతి పల్లపాటి పుల్లారావు పొదిల బిక్షం పొదిల పాపారావు మేకల మల్లికార్జునరావు శీలం పుల్లయ్య మేకపోతుల మహేష్ పొదిల రాజు నవ్య పొదిల రాము చిలకల లత శ్రీ నాగరాజు మీగడ అంజయ్య గడ్డం రామయ్య మరియు తదితర బంధు మిత్రులు పాల్గొన్నారు .

# మేడిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ చాంపియన్షిప్ పోటీలు



మొయినాబాద్,03(నగర నిజం): ప్రతి ఒక్కరూ తమ జీవిత లక్ష్యాల్లో క్రీడలను బాగస్వామ్యంచేసుకోవాలని మేడిపల్లి నాయకుడు, సామాజిక కార్యకర్త కొత్తపల్లి సురేందర్ అన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో గత రెండు రోజులుగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ చాంపియన్షిప్ పోటీలు అదివారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల్లో దాదాపు రాష్ట్రంలోని ఇతర మండలాలకు చెందిన 36 జట్లు పాల్గొన్నాయి. ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్ మ్యాచ్లో కొండాపూర్, తేర్ పూర్ జట్లు తలపడగా హోరాహోరిగా జరిగిన మ్యాచ్లో కొండాపూర్ జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గెలుపొందిన జట్టుకు బహుమతితో పాటు షీల్డును కొత్తపల్లి సురేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మంచివని, ప్రతి ఒక్కరూ తమ జీవిత లక్ష్యాల్లో క్రీడలను బాగస్వామ్యం చేసుకోవాలని సూచిం చారు. మాజీ సర్పంచ్ నవీన్, మల్లేష్, వెంకటేష్, కావాలి నవీన్ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కబడ్డీ క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గోన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు



మొయినాబాద్, మార్చ్ 03 (నగర నిజం): మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, మిత్రులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో పాల్గొన్న నాయకులు ప్రేమ్ కుమార్‌ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. చిలుకూరు, హిమాయత్ నగర్, తదితర గ్రామాల నుండి వచ్చిన అనేక మంది పార్టీ నాయకులు, శ్రేణులు, అభిమానులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జన్మదిన వేడుకల్లో స్నేహసమ్మేళనం నెలకొని, ప్రేమ్ కుమార్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పలువురు నేతలు ఆకాంక్షించారు.



# మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖాజామొయినుద్దీన్‌ను కలిసిన

- రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంగేరి మల్లేష్ నాయకులు



మొయినాబాద్ మార్చ్ 03 (నగర నిజం ) మొయినాబాద్ మున్సిపల్ కమీషనర్ ఖాజామొయినుద్దీన్ ను సోమవారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్ నగర్ గ్రామంలో గల కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంగేరి మల్లేష్ నాయకులతో కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బోకేతో సన్మానించారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీపిస్తున్న ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి సమస్యలు పరిష్కరించాలన్నారు. అదే విధంగా గ్రామాలలో పారిశుధ్యంపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంద్రూ, మక్బూల్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నెలలుగా పెండింగులో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలి

- సిఐటియు



నారాయణపేట, మార్చు3, (నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని వివిధ గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని కోరుతూ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కృష్ణ గారికి సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామరెడ్డి , సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ సోమవారం రోజు వినతిపత్రం అందజేశారు.

నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారని డిపిఓ దృష్టికి తీసుకెళ్లారు ,వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. దీనికి స్పందించిన జిల్లా అధికారి రెండు మూడు రోజుల్లో కార్మికుల ఖాతాలలో వేతనాలు పడే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు అని వారు తెలిపారు.

# నాగోల్ డివిజన్‌లో హరిహర స్కూల్‌లో సైన్స్ ఫెయిర్




నాగోల్/నగరనిజం: డివిజన్ పరిధిలోని అరుణోదయ నగర్ కాలనీలో ఉన్న హరిహర స్కూల్‌లో సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ-సురేంద్రనాథ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థుల ప్రదర్శనలను వీక్షించి, వారిని అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, విద్యార్థులు కృషి చేసి, తల్లిదండ్రులకు, సమాజానికి గర్వకారణంగా నిలవాలని, అలాగే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా, చదువును ఇష్టపడి నేర్చుకుంటే మాత్రమే విజయాన్ని సాధించగలరని ఆమె పేర్కొన్నారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ వివిధ ప్రయోగాలు, మోడళ్లను ప్రదర్శించారు. ప్రదర్శనల్లో పరిసర కాలుష్యం, సౌరశక్తి వినియోగం, శాస్త్ర సాంకేతికత ప్రాధాన్యత వంటి అంశాలు హైలైట్‌గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో హరిహర స్కూల్ డైరెక్టర్ రామ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం గురుద్వార్ సమీపంలోని ఖాన్ సాబ్ హలీం సెంటర్‌లో రుచికరమైన హొం మేడ్ హలీం లభ్యం





వనస్థలిపురం/నగర నిజం : వనస్థలిపురం గురుద్వార్ సమీపంలో నిర్వాహకులు మొహమ్మద్ ముజామిల్ అలీ ఖాన్, మొయిజ్ అలీ ఖాన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఖాన్ సాబ్ హలీం సెంటర్ లో రుచికరమైన హలీం లభిస్తుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద సూచి శుభ్రతతో సరికొత్త రుచితో ఇంట్లో నుండి తయారుచేసిన హొం మేడ్ హలీం అందుబాటు ధరల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. గత 13 సంవత్సరాల నుండి ఇక్కడ హలీం విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశం ప్రజలకు రుచికరమైన, ఆరోగ్యకరమైన హలీం అందించి రిలేషన్షిప్స్ పెంచుకోవడమేనని బిజినెస్ కాదని అన్నారు. హలీం తో పాటు మా దగ్గర డబల్ కమీతా, కద్దు కాకీర్, గుర్బానిక మీఠ లభిస్తాయి అని అన్నారు. ఒకసారి ఇక్కడ విచ్చేసి మా హలీమ్ రుచిని ఆస్వాదించాలని కోరారు. ఇక్కడ మంచి రుచికరమైన హలీం విక్రయిస్తున్నారని ఇలాంటి రుచి ఈ చుట్టుపక్కల మరెక్కడా ఉండదని అక్కడికి రెగ్యులర్ గా వచ్చే కస్టమర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ బావజ్ అలీ ఖాన్, మొహమ్మద్ అమర్ అలీఖాన్, సాద్ అలిఖాన్, మాజ్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

# హన్స గ్రాండ్ హొటల్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 3:::వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని శాంతినగర్ లో హన్స గ్రాండ్ హొటల్ ని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా హొటల్ యాజమాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మాజీ జెడ్పిటిసి దారాసింగ్, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలిరెడ్డి, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, యాలాల పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రోప్రెటర్ సర్వేశ్వర్ రెడ్డి, డాక్టర్ శెట్టి వైశాలి, శెట్టి బస్వరాజ్, పట్టణ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ కుంట్లూర్ రోడ్డులో ఘనంగా హనుమాన్ ఫిట్నెస్ ఏరా ప్రారంభోత్సవం



హయత్‌నగర్ /నగరనిజం: కుంట్లూర్ రోడ్డులో మదర్ డైరీ పక్కన హనుమంతు నేతృత్వంలో హనుమాన్ ఫిట్నెస్ ఏరా స్ట్రెంత్ కార్డియో జిమ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్, ఎస్సై లింగారెడ్డి,యూనియన్ బ్యాంక్ తుర్కయంజాల్ మేనేజర్ సోమేశ్వర్, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రస్తుతం శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడం ఎంతగానో అవసరమని, యుక్త వయస్కులు, యువత క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండగలరని తెలిపారు. హనుమాన్ ఫిట్నెస్ ఏరా ఆధునిక వసతులతో, అనుభవజ్ఞులైన ట్రైనర్లతో అందరికీ ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని అతిథులు పేర్కొన్నారు. జిమ్ నిర్వాహకుడు హనుమంతు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఫిట్నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, ఈ జిమ్ ద్వారా క్రమమైన శారీరక వ్యాయామం చేయడానికి మంచి వేదిక అందించనున్నామని చెప్పారు. ఈ ప్రారంభోత్సవంలో కనివేట రవీందర్ , బీజేపీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, కడారి యాదగిరి, పారంద సాయి ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, నాయకులు లక్ష్మి దాస్,అరుణ్, బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, యువకులు, ఫిట్‌నెస్ ప్రియులు పాల్గొన్నారు.

# హాట్ సమ్మర్‌లో బింగ్సూస్‌కు రండీ

- హాట్ సమ్మర్ లో బింగ్సూస్ మిమ్మల్ని కూల్ చేస్తుంది
- యజమాని మేకల పూజ






కొత్తపేట, మార్చి 3(నగర నిజం): కొత్త పేట్ డివిజన్ పరిధిలోని ఓంమ్ని హాస్పిటల్ సమీపంలో చందన హెూటల్ ని ఆనుకోని నూతనంగా ఏర్పాటు చేసిన బింగ్సూస్ (ట్రీట్ యువర్ సెల్ఫ్ ) ప్యూర్ వెజిటేరియన్ ఐస్క్రీమ్ పార్లర్ ను యజమాని మేకల పూజ సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇక్కడ ఈ హాట్ సమ్మర్ లో బింగ్సూస్ మిమ్మల్ని వందశాతం కూల్ చేస్తుందని ఐస్క్రీమ్ పార్లర్ నిర్వాహకులు పూజా తెలిపారు. అన్నిరకాల ఫ్లేవర్స్ తో సరసమైన ధరలకే అన్ని రకాల ఐస్ క్రీం లు,బర్గర్, పిజ్జా,స్నాక్స్, మిల్క్ షేక్స్ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ప్రామాణికమైన, నాణ్యత కలిగిన రుచి, సుచి తో కస్టమర్ల కి తక్కువ ధరలలో అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రమేష్ కుమార్ జన్మదిన వేడుకలు



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 3:::వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాండూరు నియోజకవర్గం బిజెపి శ్రేణులు, ఆయన అభిమానులు, శ్రేయోభిలాషుల మధ్యన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగానిర్వహించారు. అదే విదంగా హన్స్ గ్రాండ్ హెూటల్ లో బిజెపి యువత, నాయకులు మధ్యన రమేష్ కుమార్ కేక్ కట్ చేసి జన్మదినం జరుపుకున్నారు.తాండూర్ బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో రమేష్ కుమార్ జన్మదిన వేడుకలు గజమాలతో సన్మానించి..కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. అనంతరం రమేష్ కుమార్ నివాసం దగ్గర నిర్వహించిన జన్మదిన వేడుకలకు తాండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు, యువత తరలివచ్చి వేడుకలలో పాల్గొన్నారు.ఈ వేడుకలలో బీజేపీ నేతలు బంటారం భద్రేశ్వర్, సాహు శ్రీలత, రజనీకాంత్, బొప్పి సురేష్, నర్సిరెడ్డి, జగదీశ్, బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం







వనస్థలిపురం /నగరనిజం : మదర్ తెరిసా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో రెడీ టు సర్వ్ ఫౌండేషన్‌లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులకు బ్రెడ్, పండ్లు, నీటి బాటిళ్లు పంపిణీ చేశారు. సందీప్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .మీ జీవితంలో ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి ఎప్పుడూ నిలిచి ఉండాలని కోరుకుంటున్నానుని, ఈ ప్రత్యేక రోజును మీరు సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో అభినందనీయం. మీరు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి, మరెందరికో ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నాను అన్నారు .అనంతరం సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ మాట్లాడుతూ...మన దేశంలో ఎంతో మంది అనాథలు, వృద్ధులు, పేదలు ఆహారం లేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. వారిని ఆదుకోవడం మన సామాజిక బాధ్యత. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పిల్లల పుట్టినరోజులను ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్, నిర్వాహకులు పెద్ది శంకర్, ప్రముఖ సంఘ సేవకురాలు చేపూరి సునీత, చేపూరి సందీప్, మోకా వంశీ, చేపూరి సింధు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా వృద్ధుల లో ఆనందం నింపి, వారికి అవసరమైన సహాయాన్ని అందించడం జరుగింది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజ సేవకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని నిర్వాహకులు కోరారు.

# మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు



మీర్‌పేట్/నగరనిజం: మున్సిపల్ కార్పొరేషన్ నీటి సరఫరా, ఎలక్ట్రికల్ సిబ్బందికి ప్రావిడెంట్ ఫండ్ , ఉద్యోగుల రాష్ట్ర బీమా సదుపాయాలు సక్రమంగా అందడం లేదని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన సబితా ఇంద్రారెడ్డి, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్‌ను సంప్రదించి, ఒక వారం లేదా పది రోజుల్లో సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బందికి లభిస్తున్న అన్ని సదుపాయాలను నీటి సరఫరా, ఎలక్ట్రికల్ సిబ్బందికీ కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జమాల్‌పూర్ సునీత, మాజీ కోఆప్షన్ సభ్యులు రాజాక్, మున్సిపల్ నాయకులు, నీటి సరఫరా, ఎలక్ట్రిషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్‌ఎండీసీ ఉక్కు లిమిటెడ్‌కు "కాన్‌ఫార్మిటే యూరోపియెన్నే" ధృవీకరణ పత్రం అందజేత



నాగర్నార్, 3 మార్చి 2025: ఎన్‌ఎండీసీ ఉక్కు లిమిటెడ్ (ఎన్‌ఎస్‌ఎల్) తన ఉత్పత్తి జాబితా కోసం యూరోపియన్ యూనియన్ నోటిఫైడ్ ధృవీకరణ సంస్థ టీవీయూ నార్డ్ ద్వారా "కాన్‌ఫార్మిటే యూరోపియెన్నే" ధృవీకరణ పత్రాన్ని పొందింది. నిర్మాణ ఉత్పత్తుల నియంత్రణ (సిపిఆర్) వర్గంలో వచ్చిన ఈ ధృవీకరణ పత్రం ద్వారా ఎన్‌ఎస్‌ఎల్ ఉత్పత్తులు యూరోపియన్ నాణ్యత ప్రమాణాలను అందుకుంటున్నాయి అని ధృవీకరించబడింది. ఈ సందర్భంగా ఎన్‌ఎండీసీ ఉక్కు కర్మాగారం, నాగర్నార్ కార్యనిర్వాహక సంచాలకుడు అధిపతి ఎం.ఎన్.వి.ఎస్. ప్రభాకర్ మాట్లాడుతూ, "ఈ గొప్ప విజయానికి కారణం మా నాణ్యత, భద్రత మరియు స్థిరత పట్ల ఉన్న నిబద్ధత. మా బృందం చూపిన కృషి, అంకితభావం మరియు సహకారం లేకపోతే ఈ ఘనత సాధ్యమయ్యేది కాదు" అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. యూరోపియన్ దేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేయాలంటే సీఈ ధృవీకరణ తప్పనిసరి. ఈ ధృవీకరణతో, యూరోప్‌కు ఉత్పత్తులను ఎగుమతి చేసే అసలు పరికరాల తయారీదారులు (ఓఈఎమ్‌లు) తమ ఉత్పత్తుల కోసం ఎన్‌ఎస్‌ఎల్ నుంచి ఉక్కును కొనుగోలు చేయడానికి అవకాశం లభిస్తుంది. దీనివల్ల ఎన్‌ఎస్‌ఎల్ భారతీయ మార్కెట్లో తన వినియోగదారుల విస్తృతిని మరింత పెంచుకోగలదు. ఈ ప్రతిష్టాత్మక ధృవీకరణ పత్రాన్ని పొందడంలో రాజన్ కుమార్, ప్రధాన నిర్వహణ అధికారి (ఖనిజ ప్రాసెసింగ్) నేతృత్వంలోని బృందం కీలక పాత్ర పోషించింది. ఈ బృందంలో నాణ్యత, ఉత్పత్తి ప్రణాళిక కర్మాగార నియంత్రణ, ఉక్కు కరుగుతున్న విభాగం, పలుచని పలక నిర్మాణ యంత్రం, వేడి పట్టీ మిల్, అమ్మకాలు రవాణా విభాగాల నుంచి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. చిత్రం: సీఈ సమన్వయ బృందం ఎన్‌ఎస్‌ఎల్ కార్యనిర్వాహక సంచాలకుడు అధిపతి ఎం.ఎన్.వి.ఎస్. ప్రభాకర్‌కు సీఈ ధృవీకరణ పత్రాన్ని అందజేస్తున్న క్షణం. చిత్రంలో ప్రధాన నిర్వహణ అధికారులు బి.ఆర్.కె. శెట్టి, ఎన్. శశిధర్, అశోక్ మిశ్రా కూడా కనిపిస్తున్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా చర్యలు





రంగారెడ్డి / నగరనిజం : రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా, నీటిపారుదల శాఖ పని తీరుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు కీలకమని, అధికారులంతా అప్రమత్తంగా ఉండి సాగు నీరు, విద్యుత్తు సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూడాలని సూచించారు.

**• సాగు నీటి పర్యవేక్షణ**

భారీ నీటిపారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో సాగు నీరు అందుబాటులో ఉందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 77 లక్షల ఎకరాలలో యాసంగి పంట సాగు జరుగుతుండగా, ఇందులో 54.82 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. గత ఏడాది కంటే 2.70 లక్షల ఎకరాల వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న అధికంగా సాగు జరిగిందని తెలిపారు.

**• జిల్లాల సమస్యలు అధికారుల బాధ్యత**

సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి జిల్లాల్లో కొన్ని సాగు నీటి సమస్యలు ఎదురవుతున్నాయని, వీటిని పర్యవేక్షించి పొలాలు ఎండిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల లోటుతో కొంత మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రాజెక్టుల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థంగా వినియోగించి, చివరి ఆయకట్టుకు నీరు అందేలా చూడాలని సూచించారు.

**• ఎత్తిపోతల పథకాలు విద్యుత్తు సరఫరా**

ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జునసాగర్, ఏఎంఆర్ లిఫ్ట్, కల్వకుర్తి వంటి ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుండి వచ్చే డిమాండ్‌ను అనుసరించి సాగునీరు విడుదల చేయాలని, ఎత్తిపోతల పథకాలకు విద్యుత్తు సరఫరాలో లోటు రాకుండా డిస్కం అధికారులకు సూచించారు. పీక్ డిమాండ్ 10–15% పెరిగినా విద్యుత్తు సరఫరా లోటు లేకుండా చూసుకోవాలని చెప్పారు.

**• రైతులు సమస్యలు ప్రాధాన్యత చర్యలు**

సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితులపై పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలపై తక్షణ స్పందన ఇవ్వాలని, రైతులు ఆందోళన చెందకుండా సాగు నీటి సరఫరా సమృద్ధిగా జరుగుతుందని భరోసా కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రైతులతో వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం సంప్రదింపులు జరపాలని పేర్కొన్నారు. సాగు నీటి ఇబ్బందులున్న మండలాల్లో తహసిల్దార్, నీటిపారుదల ఇంజనీర్, వ్యవసాయ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని సూచించారు.

**• గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల తనిఖీలు**

రాష్ట్రంలోని గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో నిర్వహించిన తనిఖీల ద్వారా మెరుగైన పరిస్థితులు ఏర్పడ్డాయని, విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని తెలిపారు. కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలవుతోందని పేర్కొన్నారు. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**• జిల్లా స్థాయి సమావేశం**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను రెగ్యులర్‌గా చెక్ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేసేందుకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్, వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ రంగారెడ్డి జిల్లా

- సదరం నుండి ఏకీకృత వికలాంగ గుర్తింపు పత్రం (యూడీఐడీ) మార్పు పై అవగాహన సమావేశం





రంగారెడ్డి / నగరనిజం : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అధికారులు మరియు వైద్య అధికారులకు "సదరం నుండి ఏకీకృత వికలాంగ గుర్తింపు పత్రం (యూడీఐడీ) మార్పు" పై అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏడురకాల వికలాంగత్వాలకు మాత్రమే సదరం ధృవీకరణ పత్రం మంజూరు చేయబడుతుందని, రాష్ట్ర ప్రభుత్వం దీనిని విస్తరించి అదనంగా 21 రకాల వికలాంగత్వాలను చేర్చి మరింత ప్రయోజనం కల్పిస్తున్నట్లు వివరించారు. గతంలో, సదరం స్లాట్లు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే బుక్ చేసుకునే అవకాశం ఉండేది. అయితే, ఇప్పుడు ఏకీకృత వికలాంగ గుర్తింపు పత్రం (యూడీఐడీ) ద్వారా మీసేవ కేంద్రాల నుంచి మాత్రమే కాకుండా, ఇంటర్నెట్ ద్వారా ఇంటి నుండే కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. రంగారెడ్డి జిల్లాలో యూడీఐడీ సంబంధిత వైద్య సేవల కోసం వనస్థలిపురం ఆసుపత్రి మరియు గాంధీ ఆసుపత్రి ని కేటాయించారు. జిల్లావాసులు తమ దరఖాస్తులను ఈ ఆసుపత్రుల ద్వారా సమర్పించుకోవచ్చని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డిఆర్డిఒ) శ్రీలత, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డిసిహెచ్ఓ) చంద్రశేఖర్, కొండపూర్ ఆసుపత్రి అధికారి డా. అనురాగిణి రెడ్డి, వనస్థలిపురం ఆసుపత్రి అధికారి డా. కృష్ణా, సర్వత్ర గొప్ప ఆసుపత్రి (జిజిహెచ్) సూపరింటెండెంట్ మహేశ్వరం నాగేందర్, జిల్లా సంక్షేమ అధికారి (డిడబ్ల్యూఓ), జిల్లా ప్రణాళిక అధికారి (డిపిఒ) అధికారులు పాల్గొన్నారు.

# స్వర్ణ భారత్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మగ్గం శిక్షణ

రంగారెడ్డి / నగరనిజం : మగ్గం పని నేర్చుకునేందుకు ఆసక్తి ఉన్న వారికి స్వర్ణ భారత్ ట్రస్ట్, ముచింతల్ నందు ఉచిత శిక్షణ కల్పించనున్నట్లు యూనియన్ రసెట్ డైరెక్టర్ జిఎస్ఆర్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. స్వర్ణ భారత్ ట్రస్ట్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి సహకారంతో మార్చి 4వ తేదీ నుండి 30 రోజులపాటు ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 19 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు ఇందులో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజనం, ఉచిత వసతి సదుపాయాలు కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కోసం రంగా రెడ్డి, వికారాబాద్, మేడ్చెల్ జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరుకావాలని సూచించారు. శిక్షణకు సంబంధించి మరింత సమాచారం కోసం 7893121143, 9391487797, 9177141712 నంబర్లను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# మార్చి 31లోగా ఎల్.ఆర్.ఎస్ రుసుం చెల్లించేవారికి 25% రాయితీ

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా /నగరనిజం: ఎల్.ఆర్.ఎస్ (లేఅవుట్ నియంత్రణ పథకం) దరఖాస్తు చేసుకున్నవారు మార్చి 31, 2025లోగా రుసుం చెల్లిస్తే 25 శాతం రాయితీ పొందవచ్చని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ఈ విషయాన్ని వెల్లడిరచారు. అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్.ఆర్.ఎస్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల, మున్సిపాలిటీ స్థాయిలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు లేఅవుట్ల యజమానులతో సమావేశాలు నిర్వహించి, ప్రతి ఫ్లాట్ దారునికి ఎల్.ఆర్.ఎస్ పథకం ప్రయోజనాలను వివరించాలని సూచించారు. ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు స్వచ్ఛ ఆటోల ద్వారా ప్రచారం చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులు మార్చి 31, 2025లోపు రుసుం చెల్లిస్తే 25% తగ్గింపు వర్తిస్తుందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన కోసం రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు మండల స్థాయిలో సమయానుసారం పరిశీలన చేసి, వాటిని త్వరగా డిస్పోస్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రజావాణికి (57) ఫిర్యాదులు





రంగారెడ్డి జిల్లా /నగరనిజం: సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (57) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ 34, ఇతర శాఖలు 23, మొత్తం 57 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశం



మేడ్చల్ మల్కాజిగిరి/నగరనిజం: ప్రజావాణిలో అందిన ఫిర్యాదులు పునరావృతం కాకుండా వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల వినతులను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టర్ స్వీకరించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 100 వరకు ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్ దరఖాస్తుల కారణంగా అభ్యర్థులు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తోందని, సంబంధిత శాఖల అధికారులు ఈ విషయంలో సజాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి, ప్రజలకు తక్షణ సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని, చేపట్టిన చర్యలను ఆన్లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పెండింగ్ ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వాటిపై క్రమంగా పరిశీలన జరిపి త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్‌ను జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి విడుదల చేశారు.




**మెదక్ బ్యూరో/ నగర నిజం: వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీగా గెలుపొందిన పింగిలి శ్రీపాల్ రెడ్డికి సర్టిఫికెట్ ను అందజేస్తున్న వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

## ఇమాంపూర్‌లో ఘనంగా రేణుకా ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు

- **మాజీ ఉప సర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం**



మెదక్ బ్యూరో/ నగర నిజం తూప్రాన్, మార్చి, 3. ఇమాంపూర్ లోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలు ఘనంగా వైభవంగా కనుల పండువగా నిర్వహించారు. తాజా మాజీ ఉప సర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమాంపూర్ గ్రామ గౌడ సంఘం నాయకులు, సంఘా సభ్యులు పాల్గొన్నారు.

## రానున్న 10 రోజులు పంటలకు సాగునీరు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి తెలిపారు.



మెదక్ బ్యూరో /నగర నిజం, 03, మార్చి-2025సోమవారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి పంటలకు సమృద్ధిగా సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, సంక్షేమ హాస్టళు లో సౌకర్యాలు పరిశీలన, సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు మెదక్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదనపు కలెక్టర్ నగేష్ , ట్రాన్స్కో, వ్యవసాయ, ఇరిగేషన్, పౌరసరఫరాల, ఉద్యానవన అధికారులతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండిపాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రెవెన్యూ, వ్యవసాయ, విద్యుత్తు, ఇరిగేషన్, ఉద్యాన, శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేస్తూ వేసవిలో పంటల ఎండిపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి కాలంలో పంటలకు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పరిశీలన, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు చర్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టే ముఖ్యమైన అంశాలపై అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన సహాయాన్ని అందించాలని, ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎండకాలంలో పంటలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని దానికనుగుణంగా పని చేయాల్సిన అవసరం ఉన్నదని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఎస్సీ ట్రాన్స్కో శంకర్, ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు



మెదక్ బ్యూరో //నగర నిజం, 03 మార్చి-2025 సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ మాచారం ,రాంపూర్ ఏరియాలో గల వనదుర్గ ప్రాజెక్ట్ నుండి పొలాలకు సాగునీరు అందించే .కెనాల్ కాలువను మరియు దానికి సంబంధించిన పిల్లకాలుల ద్వారా పంట పొలాలకు అందించే సాగునీరును సంబంధిత ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా ఉండేందుకు నీటి సరఫరా సమర్థవంతంగా అమలు చేసేందుకు నీటి పారుదల శాఖాధికారులు చర్యలు చేపట్టారని చెప్పారు.

- **ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వల ఆధారంగా సాగు నీటిని పొదుపుగా వాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారని వివరించారు.**

సింగూర్ ప్రాజెక్ట్ నుండి 4.06 టీ.ఎం.సీ సాగునీరు వనదుర్గ ప్రాజెక్ట్ కు అలికేషన్ ఉన్నదని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 21 వేల 625 ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయాల్సి ఉందని వెల్లడించారు. జనవరి 15 నుండి ఏప్రిల్-చివరి వరకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళికతో పది విడుదలలో సాగునీరు సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 4 విడతల్లో సరఫరా చేయడం జరిగిందని , చెప్పారు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే బాధ్యత నిర్వహించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, ఏఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మీ టెన్త్ పాసే... నాకు బర్త్ డే గిఫ్ట్

- **కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల**
- **టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ**



రంగారెడ్డి, మార్చి 3 ( నగరనిజం ) : ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులు టెన్త్ బోర్డు ఎగ్జామ్స్ పాస్ కావడమే నాకు మీరు ఇచ్చే బర్త్ డే గిఫ్ట్ అని కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కేశంపేట్ మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ, వేములనర్వ, కేశంపేట, నిరుదవెల్లి, కాకునూర్, కొండారెడ్డిపల్లి, ఎక్లాస్ ఖాన్ పేట్, కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ చదువుతున్న విద్యార్థులతోపాటు కేశంపేట కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్ లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడారు... విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలని సూచించారు. బోర్డ్ ఎగ్జామ్స్ ఆడుతూ పాడుతూ రాయాలని సూచించారు. ఒత్తిడికి లోను కాకుండా పాఠ్యాంశాలు నేర్చుకోవాలని వివరించారు. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని, రేపటి భవిష్యత్ మీరేనని విద్యార్థులలో ప్రేరణ నింపారు. విద్యార్థుల మధ్య తన జన్మదినాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అంతకుముందు విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేశారు. జన్మదిన సందర్భంగా విశాల శ్రావణ్ రెడ్డిని ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

- **పరీక్షల వేళ ఒత్తిడిని, భయాన్ని అధిగమించాలి**
- **ఇంటర్మీడియట్ విద్యార్థులకు మంకాల శేకర్ రెడ్డి సూచన**



ఇబ్రహీంపట్నం, మార్చి 3 ( నగరనిజం) : ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షల్లో అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ ఒక మెట్టు లాంటిదని అన్నారు. విద్యార్థులకు ఈ నెల 5 తారీఖున ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ బోర్డు ఎగ్జామ్స్ లో సత్ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. నిర్ణీత సమయంలో ఎలాంటి ఒత్తిడి, ఆందోళనలకు గురి కాకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే చక్కటి తరుణమిదని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులై విజయకేతనం ఎగురవేయాలన్నదే తమ అభిమతమని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి మెరుగైన ఫలితాల్ని సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆయన సూచించారు. విద్యార్థులు 30 నిమిషాల ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడీ, భయం లేకుండా ప్రశాంతంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాయాలని విద్యార్థులకు ఆయన సూచించారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆయన ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## లోయపల్లిలో నిరూపయోగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- **వెంటనే ప్రారంభం చేసి ప్రజలకు సరైన ఆరోగ్య సేవలు అందించాలి**
- **సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు సిలివేరు రాజు డిమాండ్**



ఇబ్రహీంపట్నం, మార్చి 3 ( నగరనిజం ) : మంచాల మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో నిరూపయోగంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే ప్రారంభం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు సిలివేరు రాజు డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పించి, ప్రజలకు సరైన ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. ఈ మేరకు సోమవారం సీపీఐ(ఎం) నేతలతో కలిసి ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోనే రెండో అతిపెద్ద గ్రామం లోయపల్లిలో ప్రభుత్వ హాస్పిటల్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చిన హైదరాబాద్ లోని ప్రయివేట్ ఆస్పత్రులకు చికిత్స కోసం వేల డబ్బులు ఖర్చు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ ప్రారంభం అయితే లోయపలి గ్రామానికే కాకుండా చుట్టూ పక్కల గ్రామలకు ఉపయోగం జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పని చేస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రజలకు అవసరం అయినా పనులను మాత్రం చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే ప్రారంభం చేసి, ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బోయపల్లి సుధాకర్, గ్రామ కార్యదర్శి ఊరుపక్క లింగం, శాఖ కార్యదర్శి కిరణ్, నాయకులు వెంకటయ్య, యాదయ్య, జనార్దన్, శేఖర్, శ్రీకాంత్, జంగయ్య, గణేష్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# మగ్గం పని నేర్చుకునేందుకు ఉచిత శిక్షణ




ఇబ్రహీంపట్నం, మార్చి 3 ( నగరనిజం ) : మగ్గం పని నేర్చుకునేందుకు స్వర్ణ భారత్ ట్రస్ట్, ముచింతల్ నందు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు యూనియన్ రసెట్ డైరెక్టర్ జిఎస్ఆర్ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వర్ణ భారత్ ట్రస్ట్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి సహకారంతో మగ్గం వర్క్ ప్రోగ్రామ్ లో స్వర్ణ భారత్ ట్రస్టు, ముచ్చింతల, శంషాబాద్ నందు మార్చి 4వ తేదీ నుండి 30 రోజులపాటు ఉచిత శిక్షణ శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. శిక్షణ పొందు వారు 19-45 సంవత్సరముల మధ్య వయసు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజనము, ఉచిత వసతి సదుపాయం కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆధార్, రేషన్ కార్డులతో పాటుగా (3) ఫోటోలతో హాజరుకావాలని తెలిపారు. శిక్షణ పొందేందుకు గాను రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చెల్ జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంతాలకు చెందిన వార్తై ఉండాలని ఆయన తెలిపారు. వ్రాయడము, చదవడము తప్పనిసరిగా వచ్చి ఉండాలని తెలిపారు. మిగతా సమాచార నిమిత్తం 7893121143, 9391487797, 9177141712 ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు సకాలంలో పరిష్కారం చూపాలి

- **అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు**
- **ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 57 ఫిర్యాదులు**



ఇబ్రహీంపట్నం, మార్చి 3 ( నగరనిజం ) : ప్రజావాణి ఫిర్యాదులకు సకాలంలో పరిష్కారం చూపాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (57) ఫిర్యాదులు అందాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ%-% 34, ఇతర శాఖలు %-% 23, మొత్తం 57 దరఖస్తులు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.